Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 130, పేజీలు - 08
సోమవారం, జూలై 31, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## మేరీ మాటి మేరా దేశ్

### - కొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టిన ప్రధాని




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశంలోని అమరవీరులైన వీర యోధులకు సన్మానం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం 'మేరీ మాటి మేరా దేశ్' ప్రచారాన్ని ప్రకటించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఆల్ ఇండియా రేడియోలో దేశ ప్రజలతో మాట్లాడుతున్న విషయం తెలిసిందే. ఈ వారం 103 ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ కీలక ప్రకటన చేశారు. మేరీ మాటి మేరా దేశ్ పేరుతో

6లో

## ఆపరేషన్ ఆకర్ష్ తో ప్రధాన పార్టీలు తలమునకలు

- ఆపరేషన్ ఆకర్ష్ పై రాజకీయ పార్టీల దృష్టి
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టికెట్లు పదవులను ఎరగావేసి ప్రత్యర్థి పార్టీ నాయకులకు గాలం.
- ఆపరేషన్ ఆకర్ష్ పై చాపకింద నీరుల బీఆర్ఎస్ వ్యవహారం
- బీఆర్ఎస్,కాంగ్రెస్, నాయకులను చేర్చుకునేందుకు పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్న కమలంపార్టీ
- ఎన్నికల నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని అయోమయ పరిస్థితులు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముంచుకొస్తున్న ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలు ఆపరేషన్ ఆకర్ష్ పై గట్టిగా దృష్టి సారించాయి. ప్రత్యర్థి పార్టీల నుంచి వీలైనంతా ఎక్కువగా చేరికలను ప్రోత్సహించాలని అధికార బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. చేరికల విషయంలో మొదటి నుంచి బీజేపీ హడావిడి చేస్తునే ఉంది. ఈ నేపద్యంలో చేరికల కమిటీ చైర్మెన్ గా ఈటెల రాజేందర్ ను నియమించి పెద్ద ఎత్తున చేరికలను ప్రోత్సహించే ప్రయత్నం చేసింది. కానీ ఆ పదవిపై ఈటెల సంతృప్తిగా లేకపోవడం అనుకున్న స్థాయిలో చేరికలు లేక పోవడంతో కాషాయ పార్టీలో కొంత నిర్వేదం చోటు చేసుకుంది. ఈలోగా కర్నాటక ఎన్నికల్లో కాషాయ పార్టీ ఓడిపోవడంతో పార్టీ అధిష్టానం, ఆపరేషన్ ఆకర్ష్ ను పూర్తిగా పక్కన పెట్టి పార్టీ ప్రక్షాళనపై దృష్టి సారించింది. ఇక పార్టీలో అసంతృప్తులు, పదవుల విషయంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న గందరగోళం ఓ కొలిక్కి రావడంతో మళ్ళీ ఆపరేషన్ ఆకర్ష్ ను ముందుకేసుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ ల నుంచి పక్కా వ్యూహ రచనతో చేరికలకు రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డిని పార్టీలో చేరుకుంది. ఇంకా కాంగ్రెస్ నుంచి మరో 15-20 మంది మాజీ ఎమ్మెల్యేలతో కమలనాథులు మంతనాలు చేస్తున్నారట. ఇక హస్తం పార్టీ కూడా ఈ మద్య ఆపరేషన్ ఆకర్ష్ పై గట్టిగానే దృష్టి పెట్టింది. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్ నే లక్ష్యంగా చేసుకొని నేతలను ఆకర్షించే పనిలో నిమగ్నమైంది. బీఆర్ఎస్ బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులకు ఆశ్రయమిచ్చిన హస్తం పార్టీ. మరికొంత మందికి గాలం వేసే పనిలో ఉంది. అయితే ఆపరేషన్

6లో

## రంగంలోకి దిగిన చంద్రబాబు

- రాయలసీమపై చంద్రబాబు దృష్టి
- నాలుగు రోజుల పాటు పర్యటన
- ప్రాజెక్టులను సందర్శించనున్న బాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఏపీలోని ప్రాజెక్టుల పరిస్థితిపై మంగళగిరి టీడీపీ ఆఫీసులో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వైసీపీ ప్రభుత్వంలో ఏపీలోని ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతుండటాన్ని వివరించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టు పనులు నిలిచిపోవడాన్ని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎంతవరకు కంప్లీట్ చేశామనే విషయాలు చెబుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు నత్తనడకన జరుగుతున్నాయని వివరించారు. ఈ క్రమంలో పనులు వేగంగా చేపట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చంద్రబాబు మరో నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 1 నుంచి రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులన్నింటినీ సందర్శించేందుకు రెడీ అయ్యారు. ఈ మేరకు ఏ రోజు ఏ ప్రాజెక్టును సందర్శిస్తారనే దానిపై షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. ఆగస్టు ఒకటిన బనకచర్ల హెడ్ రెగ్యులేటర్

6లో

## పీఎస్ఎల్వీ సీ-56 ప్రయోగం విజయవంతం

### - కక్ష్యల్లోకి ఏడు విదేశీ శాటిలైట్లు



తిరుపతి (ప్రశ్న న్యూస్) భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరోసారి సత్తా చాటింది. పీఎస్ఎల్వీ సీ56 రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ రాకెట్ ద్వారా సింగపూర్ కు చెందిన ఏడు ఉపగ్రహాలను నింగిలో నిర్ధారిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది 90వ స్పేస్ మిషన్ కావడం గమనార్హం. ఈ ఉదయం 6.30 గంటలకు శ్రీహరికోటలోని షార్ సెంటర్ నుంచి

6లో

## కులవృత్తులకు చేయూత

### - రూ.1 లక్ష చెక్కుల పంపిణీ - 300 మందికి అందజేసిన హరీష్

సిద్ధిపేట (ప్రశ్న న్యూస్) రైతు భీమా తరహాలో త్వరలోనే కార్మిక భీమా అందిస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్ధిపేటలో కార్మిక భవన్ కు ఎకరం స్థలం కేటాయించారు. సిద్ధిపేటలో భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కార్మికుడి కార్డు రెన్యూవల్ పదేళ్లకు పెంచుతున్నామని చెప్పారు. కార్మి భీమా మొత్తాన్ని లక్షన్నర నుంచి రూ.3 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ప్రతీ కార్మికుడి డిజిటల్ కార్డుకయ్యే ఖర్చు బాధ్యత తమదేనని, 5 లక్షల రూపాయల వరకూ ఉచితంగా ఆరోగ్య శ్రీ వైద్య సేవలు కార్మికులు అందిస్తామని ప్రకటించారు. దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసి వారి కాళ్లపై వాళ్లు



నిల్చునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చింది. ఇదే తరహాలో బీసీలకు ఆర్థిక చేయూత కోసం సీఎం కేసీఆర్ రూ.లక్ష బీసీబంధుని తీసుకొచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీసీల నుంచి కొన్ని కుల, చేతి వృత్తుల వారి నుంచి దరఖాస్తులు తీసుకుని, పరిశీలించిన అనంతరం అర్హుల జాబితాను సిద్ధం చేశారు. సిద్దిపేట వయోలా గార్డెన్స్‌లో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో

6లో

## 163 మంది సీఐలు ట్రాన్స్ ఫర్

### - ఉత్తర్వులు జారీ చేసిన హైదరాబాద్ సీపీ

హైదరాబాద్ : తెలంగాణలో మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్స్ పెక్టర్లు బదిలీ అయ్యారు. ఏకంగా 163 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ హైదరాబాద్ కమిషనర్సీవీ ఆనంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశకాలను దృష్టిలో ఉంచుకుని సీఐలను బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల కోడ్అమల్లోకి రావటానికి ముందే పోలీసుల బదిలీలు జరిగిపోవాలని ఈసీ సూచించింది. సబ్ ఇన్ స్పెక్టర్ మొదలుకుని ఐపీఎస్ అధికారుల వరకు ట్రాన్స్ ఫర్ చేయాలని ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశకాలు రావడంతో ఒకేసారి భారీ సంఖ్యలో 163 మంది సీఐలను ట్రాన్స్ ఫర్ చేశారు సీపీ. తాజా బదిలీలు పరిశీలిస్తే.. చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ గా నరేష్, ఎస్ఆర్ నగర్ ఇన్స్పెక్టర్ గా ప్రసాద్ రావు, మారేడ్ పల్లి ఇన్స్పెక్టర్ గా తిమ్మప్ప , నల్లకుంట ఇన్స్పెక్టర్ గా జగదీశ్వర్ రావు ట్రాన్స్ ఫర్ అయ్యారు. సీఐల బదిలీలకు సంబంధించి సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



### పోలీసు అధికారుల బదిలీపై సోషల్ మీడియాలో పోస్ట్

ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌లో 163 మందికి పైగా

6లో

## మరిది కళ్లలో ఆనందమే టార్గెట్

### - పురందేశ్వరికి ఎంపీ విజయసాయిరెడ్డి కౌంటర్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ బీజేపీ ఛీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత దగ్గుపాటి పురందేశ్వరి స్పీడ్ పెంచారు. అధికార వైసీపీపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అప్పులకు.. కట్టిన ఇళ్లకు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ జేబులు నింపుకోడానికి ఏపీ పాలకులు పాకులాడుతున్నారని మండిపడ్డారు. చేసిన అప్పులు, కట్టిన ఇళ్ళపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం జారీ చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం అనధికారికంగా రూ. 4.74 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆ భారాన్ని ప్రజలపై రుద్దుతోందని ఆమె ఆరోపించారు. విశాఖకు కేంద్ర ప్రభుత్వం లక్షా 57 వేల ఇళ్లు ఇచ్చిందని, ఏపీలో జగన్ ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇళ్లు కట్టించి ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని పురంధేశ్వరి డిమాండ్ చేశారు. ఏపీకి బీజేపీ ఏమీ చేయలేదనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. వైజాగ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ పెట్టిన తర్వాత రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆమె అన్నారు. ఎంపీ కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేస్తే ఇక సామాన్యుల గతి ఏమిటని ఆమె ప్రశ్నించారు. కరోనా సమయంలో శ్లాబులు మార్చి ప్రజలపై వెయ్యి 500 కోట్ల రూపాయల భారం వేసినట్లు ఆమె ఆరోపించారు. పురందేశ్వరి వ్యాఖ్యలకు

6లో

## పాకిస్థాన్‌లో బాంబు పేలుడు

- 40 మంది దుర్మరణం, 50 మందికి గాయాలు
- రాజకీయ పార్టీ సమావేశం టార్గెట్‌గా బాంబు బ్లాస్టింగ్



ఇస్లామాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వాలో భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది ప్రాణాలు కోల్పోగా మరో 30 మందికిపైగా గాయపడ్డారు. బజౌర్స్ కౌర్‌లోని జమియత్ ఉలేమా ఇ ఇస్లాం ఫజుల్ అనే రాజకీయ పార్టీ సమావేశంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. బాంబు పేలుడులో ఆ పార్టీకి చెందిన స్థానిక నేత కూడా చనిపోయారని సమాచారం. జెయూఐ భేటీకి 500 మంది వరకూ హాజరైనట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని

6లో

## పొంచి ఉన్న పెను ముప్పు

- వాతావరణ మార్పులతో కరిగిపోతున్న హిమానీనదం
- భారీ లోతులో ఏర్పడనున్న మూడు సరస్సులు
- వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియాలజీ అధ్యయనం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లడఖ్ హిమానీనదం వేగంగా కరిగిపోతోందని, దీని కారణంగా మూడు సరస్సులు ఏర్పడే అవకాశం ఉందని తాజా అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది. పరకాచిక్ హిమనీనదం కరిగిపోయి

6లో

## ములుగులో జలవిలయం

- ములుగు జిల్లా దయనీయ పరిస్థితులపై మంత్రి సమీక్ష
- జిల్లావ్యాపంగా తెగిపోయిన 75 చెరువులు
- 16 మంది గల్లంతు కాగా, 13 మృతదేహాలు లభ్యం



ములుగు (ప్రశ్న న్యూస్) కుండపోత వర్షాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలమైంది. రికార్డు స్థాయి వర్షపాతంతో వరదలు ఉప్పొంగి చాలా ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జలవిలయమే జరిగింది. వర్షాలు ఆగిపోయి రెండు రోజులు అవుతోన్న ఇంకా కొన్ని ప్రాంతాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయంటే ఎంతటి భయానక పరిస్థితులు ఎదురయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఇక ములుగు జిల్లాలో జనాలైతే ఇంకా వణుకుతూనే ఉన్నారు. భారతదేశచరిత్రలోనే మొదటిసారిగా ములుగు జిల్లాలో 70 శాతం నమోదు వర్షపాతం నమోదైంది. దీంతో వాగులు, వంకలు ప్రమాదకర స్థాయిలో ఉప్పొంగాయి. జంపన్న వాగు ఉగ్రరూపం దాల్చటంతో చాలా గ్రామాలు నీట మునిగిపోయాయి. జిల్లాలో 805

6లో

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

# మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి



శంషాబాద్( ప్రశ్న న్యూస్ ) రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు శంషాబాద్ మున్సిపాలిటీలోని పలు కాలనీలను ఆదివారము మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి పర్యటించిన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలలో పరిశుభ్రత పట్ల పరిసరాల పట్ల అవగాహన కల్పించారు. నివాసాల మధ్య చెత్తకుప్పలను వేయరాదని సూచించారు. ప్రతి పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలియజేశారు.

## లింకు రోడ్డు మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఆపివేసిన అధికారులు

**- బ్రిడ్జ్ వద్ద నిరసన చేపట్టిన 46వ డివిజన్ కార్పొరేటర్**

**- బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయండి**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** స్థానిక రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని 46వ డివిజన్ అడ్డగుంటపల్లి రమేష్ నగర్ కు లింకు రోడ్డు మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఆపివేసిన కార్పొరేషన్ అధికారులు బ్రిడ్జ్ వద్ద నిరసన చేపట్టిన 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య యాదవ్, స్థానిక 46వ డివిజన్ కాకతీయ నగర్ అడ్డగుంటపల్లి రమేష్ నగర్ కు వెళ్లి రోడ్డు దాదాపు ఈ రోడ్డుపై నుండి నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పై నుండిస్కూల్ బస్సులు స్కూల్ పిల్లలు సంఘటిత సంఘటిత కార్మికులు చాలామంది 46 డివిజన్ లో వేలాది మందికి ఉపయోగపడే రోడ్డు నెల రోజుల్లో తయారు చేస్తానన్న అధికారులు ఇప్పటికీ ఆరు నెలలు గడిచినది ఇప్పటివరకు కూడా బ్రిడ్జి నిర్మాణం యధా స్థానంలోనే ఉన్నది ఇంతవరకు సగం పని కూడా పూర్తి కాలేదు. రాకపోగాలకు ఇబ్బంది లో జనాలు అష్ట వేస్తే గురవుతున్నారు పలుమార్లు 46 డివిజన్ కార్పొరేటర్ పాతపాల్లి లక్ష్మి, ఎల్లయ్య యాదవ్, పలుసార్లు రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో మొరపెట్టుకున్న అందులో అధికారులు వారి పేరు వీరు పేరు వారు చెబుతూ బ్రిడ్జి నిర్మాణం ను పట్టించుకోవడం లేదు 46వ డివిజన్ కార్పొరేటర్పాతపాల్లి లక్ష్మి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య యాదవ్ బ్రిడ్జి సందర్శించి నిరసన కార్యక్రమం చేపట్టారు ఇప్పటికైనా త్వరగా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని రామగుండం కార్పొరేషన్ అధికారులను హెచ్చరించారు ఈ బ్రిడ్జి నిర్మాణం వారం రోజుల్లో పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోతే 46 డివిజన్ ప్రజలు తో కలిసి రామగుండం కార్పొరేషన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి మంథని ఎంపీపీ పరామర్శ



**మంథని( ప్రశ్నన్యూస్ )** మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన విశ్రాంత కార్మికుడు మీసాల నర్సయ్య గుండెపోటు తో ఆదివారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఎం పి పి కొండ శంకర్ పరామర్శించారు. అందరితో కలివిడిగా ఉండే నర్సయ్య మరణించడం బాధాకరం అన్నారు. ఆయన వెంట వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్ రెడ్డి, టీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కర్రు నాగయ్య ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 1లక్ష ఎల్ఓసి ఇప్పించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



**మంథని (ప్రశ్న న్యూస్ )**మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన ఆర్. మల్లేశ్వరి కి కాలు సర్జరీ సంబంధించిన 1 లక్ష ఎల్ ఓ సి ని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించి ఇప్పించారు. నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 1లక్ష ఎల్ఓసి మంజూరు చేయించిమంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఈ రోజు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగిందనీ తెలిపారు.

## గోపాల్ పూర్ మానేరు తీరంలో పంట పొలాల్లో ఇసుక మేటలు

**- రైతుల భుజాలపై అప్పుల మూటలు**

**- సందర్శించిన అధికారులు సర్వే చేయని వ్యవసాయ అధికారులు**



**మంథని (ప్రశ్న న్యూస్ )** జులై 18 నుంచి 28 వరకు కురిసిన భారీ వర్షాలతో మానేరు ఉప్పొంగి పంట పొలాల్లో వరద నీరు చేరి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది.మానేరు తీరంలో గోపాల్పూర్ గ్రామానికి చెందిన రైతుల సుమారు 150 ఎకరాల్లో ఇసుక మేటలు వేసి పంట పొలాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ముందస్తు నాట్లు వేసిన రైతులకు నిరాశే మిగిలింది. అప్పులు చేసి నాట్లు వేసుకున్న రైతులకు తీరని అప్పుల భారం మిగిలింది. ముందస్తుగా వేసిన నాట్లు కలుపు దశకు వచ్చిన సమయంలో భారీ వర్షాలు కురిసి వరద నీరు పంట పొలాలను పూర్తిగా ముంచేసింది. ఇసుక మేటలు వేయడంతో పొలాల హద్దులు చెరిగిపోయాయి. పంట పొలాల్లోని ఇసుకమేటలు తొలగిస్తే గాని మళ్లీ పంట వేసుకునే పరిస్థితులు కానరావడం లేదు.ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు పంటలు చేతికి రాకుండా పోయాయి. రైతుల ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పంట నష్టాన్ని సర్వేల ద్వారా అంచనా వేసి రైతులకు పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని గోపాల్ పూర్ రైతులు కోరుతున్నారు.

## పంట పొలాలకు వెళ్లేందుకు రైతులకు తాత్కాలిక దారి



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోనీ బోయినిపేటలో ఖరీఫ్ సీజన్ పంట సాగు కొరకు రైతాంగానికి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేశారు. మంథని మునిసిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దగ్గరుండి తాత్కాలిక రోడ్డు నిర్మాణం పనులు చేపించారు. దీంతో రైతులు పంట పొలాలకు ఎరువులు, నారు తీసుకెళ్లడానికి మార్గం సులువైందని ఆనందం వ్యక్తం చేసినారు.

## మాజీ ఎంపిటిసి బీముని వెంకట స్వామి పై అడవి పంది దాడి

**- తీవ్ర గాయాల పాలైన మాజీ ఎంపిటిసి**



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, ప్రస్తుత సర్పంచ్ భీముని పుష్పభర్త భీముని వెంకటస్వామి ఆదివారం ఉదయం అడవి పంది దాడిలో తీవ్ర గాయాల పాలయ్యాడు. బాధితుని వివరాల మేరకు మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి ఆదివారం ఉదయం రోజు మాదిరిగా తన సొంత పొలానికి వెళ్లి గట్లు చెక్కుతుండగా చెట్లపొదలో ఉన్న అడవి పంది ఒక్కసారిగా రైతు, మాజీ ఎంపిటిసి వెంకట స్వామిపై దాడి చేసింది.ఈ దాడిలో అడవి పంది స్వామిని తీవ్రంగా గాయపరిచింది. చుట్టుపక్కల రైతులు గమనించి స్వామిని హుటా హుటిన మంథని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు.

## షార్ట్ ఫిలింకు ఉత్తమ అవార్డు పొందిన బు ద్యార్థి బుచ్చయ్యను

**- సన్మానించిన ఎంపీపీ**

**- ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్**



**మంథని (ప్రశ్న న్యూస్ )** రామగిరి మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో ఆదివారం రోజు రామయ్యపల్లె గ్రామ మాజీ సర్పంచ్ బుద్ధర్తి బుచ్చయ్యను తను చేసిన షార్ట్ ఫిలింకు రాష్ట్రంలో ఉత్తమ అవార్డు రావడాన్ని పురస్కరించుకుని సహచర విద్యార్థి బాల్య స్నేహితులు కన్నూరి శ్రీశైలం రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉరి ప్రజల్ల మధ్యలో సన్మానం చేయడం జరిగింది గతంలో గ్రామ ఉత్తమ జాతీయ అవార్డ్ గ్రహీత,వి.ఎస్.ఎస్ ఛైర్మన్ గా ప్రజాల మన్ననలు పొంది ,ప్రస్తుతం పారిశ్రామిక వేత్తగా ఉన్న బుచ్చయ్య ను పులమతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వనం రామచెంద్రరావు,అర్చకులు మురళీధర్ రావు,శెంకేషి రవీందర్,కన్నూరి మల్లేష్, ఎదునూరి శ్రీనివాస్,దేవునూరి ఓదెలు,అడ్డురి మల్లయ్య, ఎదునూరి గట్టయ్య,నగులమాల్యాల శేఖర్,శీలం రాజయ్య, మాటేటి శ్రీనివాస్,సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని సంతోషాని వాక్యతం చేస్తూ ఇంకా మరిన్ని కార్యక్రమంలో మీరు ఇంకా విజయాలు చేకూర్చాలని కోరుతూ స్వీట్స్ పంపిణీ చేసారు.

## డబుల్ సెంచరీకి చేరిన టమాట ధర

**- భగ్గు మంటున్న కూరగాయల ధరలు**



**మంథని( ప్రశ్న న్యూస్ )** మార్కెట్లో కూరగాయల ధరలు సామాన్యులకు భారంగా తయారయ్యాయి. రోజురోజుకు మితిమీరిన ధరలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనలేని పరిస్థితికి చేరుకున్నారు.దినసరి కూలీ చేసుకుని బతికే వారికి రోజూ పని దొరకడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పెరిగిన కూరగాయల ధరలు ఆందోళన గురి చేస్తున్నాయి. ఈసారి ఎండ వేడికి కూరగాయల ఉత్పత్తి భారీగా పడిపోయింది. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు కూరగాయల చేలు నీట మునిగి పంట దెబ్బతిని ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరగడంతో ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. ఇటీవల వారం రోజులుగా కురిసిన వర్షాలకు దిగుమతి లేక కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇప్పటికే నిత్యవసర ధరలతో ఇబ్బందులు పడుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు పెరిగిన కూరగాయల ధరలు భారంగా మారాయి. నెల రోజుల క్రితం వరకు అందుబాటులో ఉన్న కూరగాయల ధరలు మూడింతలకు పైగా పెరిగిపోయాయి. పేద మధ్యతరగతి ప్రజలకు పప్పు దినుసులతోనే సరిపెట్టుకునే పరిస్థితి ఏర్పడింది కూరగాయల ఉత్పత్తి పడిపోవడంతో దిగుమతులు తగ్గిపోయాయి. కూరగాయల ధరలు పెరగడంతో కొనుగోళ్ళు కూడా పడిపోయాయి. కూరగాయల పెరుగుదలతో సామాన్యలక కుటుంబాలకు అదనం భారం పడింది. ఒక కుటుంబానికి వెయ్యి రూపాయల పైనే భారం పడుతుంది. ఆదివారం మంథని మార్కెట్లో టమాటా ధర రూ. 200 లకు చేరుకుంది. ఏ కూరగాయకొన్నా రూ. 100 రూపాయలకు తగ్గేది లేదనే పరిస్థితిలో ఉన్నాయి. ఉల్లిగడ్డలు రూ. 40 కి చేరుకున్నాయి. పెరిగిన ధరలతో చిరు వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. హెూల్సేల్ వ్యాపారుల వద్ద కూరగాయలు కొనుగోలు చేసి అమ్ముకునే వ్యాపారులు ధరలు ఎక్కువగా ఉండటంతో కొనుగోలు జరగడం లేదని ఆందోళన చెందుతున్నారు. పెరిగిన ధరలతో కూరగాయల అమ్మకాలను కూడా తగ్గించుకోవలసి వస్తుందని అంటూ ఉన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి కూరగాయలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## బాచుపల్లిలో వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేపీవీ**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలు అశేష భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే అమ్మవారి ఆలయానికి మహిళలు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించి తమ ఇష్టదైవమైన అమ్మవారికి కోరికలను విన్నవించుకున్నారు. ఈ వేడుకలతో బాచుపల్లిలో పెద్ద ఎత్తున సందడి నెలకొంది. ఈ ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ఎన్.ఎం.సీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్‌లతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని, వారిని సుఖశాంతులతో, సిరి సంపదలతో ఉండేలా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, స్థానిక డివిజన్ వాసులు, బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేహెచ్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో ఆదివారం టిపిసిసి ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద బోనాల పండుగ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, మొక్కుబడులు సమర్పించి వి జ య ాం వ ం త ాం గా నిర్వహించారు. బోనాలతో ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీయేటా ఈ బోనాల పండుగ ఉత్సవాలను ఎంతో గొప్పగా నిర్వహిస్తామని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు, ప్రజలకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



## కుషాయిగూడ ఈసీఐఎల్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల దుర్మరణం



కాప్రా (ప్రశ్న న్యూస్) అతివేగం ఇద్దరి యువకుల ప్రాణాలు తీసిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. కుషాయిగూడ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం రామంతాపూర్ లో నివసించే జనగాంకు చెందిన నరేష్ (23) మౌలాలిలో నివసించే క్రాంతి (23) ఇద్దరు యువకులు మౌలాలి నుండి కుషాయిగూడ వైపు ఆదివారం తెల్లవారు జామున 4:40గంటల సమయంలో టీఎస్ 02 ఎఫ్ డి 3837 నంబర్ బైక్ పై వెళ్తూ అదుపుతప్పిఈసీఐఎల్ చౌరస్తాలో ఉన్న దిమ్మెను బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు పోలీసులు.

## కండ్ల కలక విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి

**- ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి. జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** నాన్‌స్టాప్ వర్షాలతో కండ్లకలక కేసులు పెరిగిపోతున్నాయి. పెరిగిన తేమ, నీటి ద్వారా వ్యాపించే వ్యాధికారకాల కారణంగా ఈ అంటువ్యాధి వస్తుందని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ సరైన నివారణ చర్యలు, సత్వర చికిత్స తీసుకోకపోతే పరిస్థితి అదుపు తప్పవచ్చు అన్నారు. కండ్లకలకను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం వ్యక్తిగత పరిశుభ్రత అన్నారు. సబ్బుతో చేతులను క్రమం తప్పకుండా కడగాలి. ముఖ్యంగా వస్తువులను తాకిన తర్వాత, తినడానికి ముందు, బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత హ్యాండ్ వాష్ చేసుకోవాలన్నారు. కళ్లను తాకడం లేదా రుద్దడం మానుకోవాలని, అలా చేయడం వల్ల ఇన్ఫెక్షన్‌లకు కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌లు కళ్లలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. కండ్లకలక సంక్రమించే ప్రమాదాన్ని తగ్గించడానికి పరిసరాలను శుభ్రంగా, దుమ్ము లేకుండా చూసుకోవాలన్నారు. కలుషితమైన వ్యక్తిగత వస్తువులైన టవల్స్, హాంకీలు, ఐ మేకప్, కాంటాక్ట్ లెన్స్‌ల ద్వారా కండ్లకలక సులభంగా వ్యాప్తి చెందుతుందని, వర్షాకాలంలో మీ కుటుంబ సభ్యులతో కూడా ఈ వస్తువులను పంచుకోవడం మానుకోవడం మంచిదాన్నారు. వర్షాకాలంలో రద్దీగా ఉండే ప్రదేశాలల్లో తిరగడం తగ్గించాలని సూచించారు. ఇన్ఫెక్షన్‌లకు గురయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి, అలాంటి ప్రాంతాలకు దూరంగా ఉండటానికి ప్రయత్నించాలాన్నారు. నీటి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్‌లకు గురికావడాన్ని తగ్గించడానికి, భారీ వర్షం సమయంలో ఇంట్లోనే ఉండటానికి ప్రయత్నించండి. మీరు తప్పనిసరిగా బయటికి వెళ్లినట్లయితే, దుమ్ము, చెత్త నుంచి మీ కళ్లను రక్షించడానికి సన్ గ్లాసెస్ వంటి రక్షిత కళ్లద్దాలను ధరించండం ఉత్తమం అని అన్నారు. కండ్లకలక వచ్చిందని అనుమానం వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## సంపాదకీయం

# అటవీ సంరక్షణ ఇలాగేనా!

'నేను అరణ్యంలో సంచరించివచ్చిన ప్రతిసారీ ఆ వృక్షాలకు మించి ఎంతో ఎత్తుకెదిగిన భావన నన్ను చుట్టుముడుతుంది' అంటాడు అమెరికన్ ప్రకృతి ప్రేమికుడు హెన్రీ డేవిడ్ థోరో. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటానికి, మన కళ్లముందే చిన్నబోతున్న పర్యావరణానికి జీవం పోయడానికి అడవులు ఎంతగానో తోడ్పడతాయి. అందుకే లోక్‌సభలో ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో అతి ముఖ్యమైన అటవీ సంరక్షణ (సవరణ) బిల్లు ఆమోదం పొందటం ఆందోళన కలిగి స్తుంది. నాలుగు దశాబ్దాల క్రితం...అంటే 1980లో ఆమోదం పొందిన అటవీ సంరక్షణ చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదించింది. బిల్లు ప్రారంభంలోని లక్ష్య ప్రకటన ఎంతో ఉదాత్తమైనది. భూమండలం వేడెక్కి, పర్యావరణం దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకుంటున్న వర్తమా
నంలో అడవుల విస్తరణ అత్యవసరమని ఆ ప్రకటన తెలిపింది.

2030 నాటికల్లా అదనంగా దాదాపు మూడువందల కోట్ల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గిస్తామని పారిస్ ఒడంబడికలో మన దేశం హామీ ఇచ్చిన సంగతిని కూడా ప్రస్తావించింది. ఇవి సాధించాలంటే అటవీ విస్తరణ, అడవులపై ఆధారపడిన వర్గాల జీవికను మెరుగుపరచటం అవసరమని బిల్లు సరిగానే గుర్తించింది. కానీ అటు తర్వాత ప్రతిపాదించిన సవరణలన్నీ అందుకనుగుణంగా లేవు. మణిపుర్‌లో దుండగులు సాగించిన అత్యంత అమానవీయ దురంతాలపై విపక్షాలు ఆగ్రహోదగ్రమై చర్చకు పట్టుబట్టిన పర్యవసానంగా పార్లమెంటు స్తంభించిపోవటంతో ఈ సవరణ బిల్లు బుధవారం మూజువాణి ఓటుతో గట్టెక్కింది. ఈమధ్యకాలంలో అత్యంత ప్రాధాన్యతగల ఫైనాన్స్ బిల్లులే ఆ దోవన ఆమోదం పొందిన సందర్భా లుంటున్నాయి. ప్రభుత్వ లావాదేవీలు నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది గనుక అది తప్పనిసరి కూడా కావొచ్చు. కానీ అటవీ సంరక్షణ చట్టం సవరణ బిల్లుకు అంత తొందరేమొచ్చింది?

దేశంలో 1980లో అటవీ సంరక్షణ చట్టం ఎందుకు తీసుకురావాల్సివచ్చిందో గుర్తుచేసుకోవాలి. అంతకుముందు మూడు దశాబ్దాలపాటు ప్రభుత్వాలు ఎడాపెడా అడవుల నరికివేతకు అనుమతి చ్చిన పర్యవసానంగా 42 లక్షల హెక్టార్ల అడవులు కోల్పోయామని గ్రహించిన తర్వాత ఆ చట్టాన్ని తీసుకొచ్చారు. నిజానికి ఆ చట్టం తీసుకొచ్చేనాటికి పర్యావరణంపై ఇప్పుడున్నంత చైతన్యం లేదు. 1985 తర్వాతే అంతర్జాతీయంగా కూడా పర్యావరణ స్పృహ పెరిగింది. ఒకరకంగా అటవీ సంరక్షణ చట్టం అత్యంత కఠినమైనది. అందువల్లే ఆ చట్టం వచ్చాక ఈ నాలుగు దశాబ్దాల్లో కోల్పోయిన అటవీ భూములు 15 లక్షల హెక్టార్ల లోపే. మన భూభాగంలో కేవలం 21 శాతం మాత్రమే అడవులు న్నాయి.

అందులో దట్టమైన అరణ్యాలున్న ప్రాంతం కేవలం 12.37 శాతం. ఈ దట్టమైన అడవులు ప్రధానంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రల్లోనే ఉన్నాయి. వీటిని ప్రాణప్రదంగా కాపాడుకోవటం, వీలైనంతమేరకు విస్తరించటం ధ్యేయం కావలసిన సందర్భంలో తీసుకొచ్చిన సవరణ బిల్లు అందుకనుగుణంగా లేదు. ప్రభుత్వ రికార్డుల్లో అడవులుగా నమోదైన భూములన్నీ అటవీ భూములకిందికే వస్తాయని 1980 చట్టం చెబుతుండగా, 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దాన్ని మరింత విస్తరించింది. నిఘంటు అర్థాన్ని సంతుష్టి పరిచేలా ఉండే భూములు సైతం ఆ చట్టం పరిధిలోకొస్తాయని తెలిపింది. తాజా బిల్లు దాన్ని పూర్తిగా మారుస్తోంది. 1980 లేదా ఆ తర్వాత ప్రభుత్వ రికార్డుల్లో అటవీ ప్రాంతంగా నమోదైవున్న భూములకు మాత్రమే ఆ చట్టం వర్తిస్తుందని చెబుతోంది. నాగాలాండ్ వంటి కొన్ని రాష్ట్రాల్లో శతాబ్దాలుగా అడవులుగానే ఉంటున్నా ఇప్పటికీ ప్రభుత్వ రికార్డులకెక్కని భూములున్నాయి.

ముఖ్యంగా గడ్డి భూములు, మడ అడవుల వంటి వాటికి అడవులుగా గుర్తింపులేదు. వాటికి అటవీ సంరక్షణ చట్టం వర్తించదని చెబితే ఏం జరుగుతుందో ఊహించటం కష్టం కాదు. దేశంలోని అటవీ భూముల్లో 15 శాతం ప్రాంతానికి ఈ సవరణ వల్ల కీడు జరుగుతుందన్నది పర్యావరణవేత్తల ఆందోళన. తాజా బిల్లు దేశభద్రతను ప్రస్తావించి అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాలైన అధీన రేఖ, వాస్తవాధీన రేఖ వంటి చోట్ల వంద కిలోమీటర్ల పరిధిలో అటవీభూములుంటే వ్యూహాత్మక అవసరాల కోసం ఆ భూములను ముందస్తు అనుమతి లేకుండానే తీసుకోవచ్చన్న సవరణను ప్రతిపాదించింది.

## ఇన్‌స్టాలో పరిచయమైన అబ్బాయి కోసం..

## పాకిస్థాన్ వెళ్లేందుకు రెడీ అయిన 16 ఏండ్ల బాలిక




జైపూర్, సోషల్ మీడియా ప్రేమ ఘటనలు ఇటీవల తరచుగా వెలుగుచూస్తున్నాయి. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన పాకిస్థాన్ అబ్బాయిని కలిసేందుకు 16 ఏండ్ల బాలిక ప్రయత్నించింది. విమానంలో లాహోర్ వెళ్లేందుకు శుక్రవారం రాజస్థాన్‌లోని జైపూర్ ఎయిర్‌పోర్టుకు వెళ్లగా.. ఎయిర్‌పోర్టు అధికారులు బాలికను అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. అంతర్జాతీయ ప్రయాణానికి అవసరమైన ఎటువంటి పత్రాలు లేకుండా, లాహోర్ వెళ్లేందుకు టికెట్టు ఇవ్వండి! అంటూ బాలిక అడిగింది. దీంతో పాటుగా ఒక కట్టు కథ అల్లింది. పేరు గజల్ మహ్మద్‌గా పేర్కొన్న సదరు బాలిక.. తాను పాకిస్థాన్ పౌరురాలిని అని, మూడేండ్ల క్రితం తమ సమీప బంధువు ఒకరితో భారత్‌కు వచ్చానని, పెండ్లికి బలవంతం చేస్తుండటంతో తిరిగి తన దేశానికి వెళ్లాలని అనుకొంటున్నానని అధికారులకు చెప్పింది. విచారణలో బాలికను సికర్ జిల్లాలోని శ్రీమధోపూర్‌కు చెందిన నివాసిగా అధికారులు గుర్తించారు.

## తప్పిపోయిన భర్తలా ఉండటంతో వేరొక వ్యక్తిని ఇంటికి తీసుకొచ్చింది..ఆపై ఏమైందంటే..!



లక్నో : పదేండ్ల కిందట తప్పిపోయిన భర్త కనిపించాడనుకుని ఆ మహిళ ఓ వ్యక్తిని ఇంటికి తీసుకువచ్చింది. యూపీలోని బలియా జిల్లాలో ఈ ఘటన వెలుగుచూసింది. ఆస్పత్రి ఎదుట జానకి దేవికి ఓ దివ్యాంగుడు కంటపడగా పదేండ్ల కిందట తప్పిపోయిన తన భర్త మోతీ చంద్ అనుకుని ఇంటికి తీసుకెళ్లింది.ఆస్పత్రి ఎదుట గడ్డం పెంచుకుని మాసిన బట్టలతో కనిపించిన వ్యక్తిని మహిళ తన భర్త అని పొరబడింది. ఇన్నిరోజులు నీవు ఎక్కడున్నావు..ఎక్కడికి వెళ్లావని ప్రశ్నించగా అతడు మౌనం దాల్చాడు. ఆపై ఆయన తన భర్త మోతీచంద్ అని భావించిన జానకి అతడిని ఇంటికి తీసుకువెళ్లింది. భర్త ఒంటిపై పుట్టుమచ్చలు ఉండటంతో వాటిని గుర్తించేందుకు అతడి శరీరాన్ని పరిశీలించగా పుట్టుమచ్చలు లేకపోవడంతో అతడు జానకి భర్త కాదని వెల్లడైంది. ఆ వ్యక్తిని రాహుల్‌గా గుర్తించిన జానకి క్షమాపణ కోరింది. గ్రామస్తులు రాహుల్‌ను అతడి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## శ్రీశైలం క్షేత్రంలో అంకాళమ్మ అమ్మవారికి ఘనంగా బోనం సమర్పణ



శ్రీశైలం : శ్రీశైలం మహాక్షేత్ర గ్రామ దేవత అంకాళమ్మ అమ్మవారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆదివారం ఘనంగా బోనం సమర్పించారు. మూల నక్షత్రం సందర్భంగా లోక కల్యాణం కోసం దేవస్థానం తరుపున బోనాలు సమర్పించడం ఇదే తొలిసారి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న, ప్రధానార్చకులు శివప్రసాద్ స్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు పి. మార్కండేయ శాస్త్రి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐఎన్‌వి. మోహన్, అర్చకస్వాములు, వేదపండితులు కలిసి సంప్రదాయబద్ధంగా నూతన పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు, గాజులు, ఫలాలు, పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం అంకాళమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించాలని అమ్మవారిని కోరినట్లు ఆలయ అధికారులు,అర్చకులు తెలిపారు. అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు జరుగకుండా, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ బోనం సమర్పించినట్లు వెల్లడించారు. ఇకపై ప్రతియేట అమ్మవారికి బోనం సమర్పిస్తామని వారు పేర్కొన్నారు.

## రిటైర్మెంట్ తర్వాత కలల కారు సొంతం..

## లగ్జరీ కారును కొనుగోలు చేసిన పెద్దాయన



న్యూయార్క్ : అత్యంత ఖరీదైన కారు లంబోర్గినిని సొంతం చేసుకోవాలని ఎందరో కలలు కంటారు. రాత్రింబవళ్లు పనిచేసి కొందరు తమ కలను సాకారం చేసుకుంటే మరికొందరు కలల కారు కోసం దశాబ్ధాల పాటు శ్రమిస్తుంటారు. ఓ వ్యక్తి తన రిటైర్మెంట్ తర్వాత లగ్జరీ లంబోర్గినిని కొనుగోలు చేసి మురిసిపోయిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ వీడియోను ది ఫైజెన్ ట్విట్టర్‌లో షేర్ చేసింది. ఈ క్లిప్‌లో పెద్దాయన తన ముఖంలో చిరునవ్వుతో బ్రాండ్ న్యూ లంబోర్గిని నుంచి దిగడం కనిపిస్తుంది. ఈ వృద్ధుడు రిటైర్మెంట్ అనంతరం ఖరీదైన కారును కొనుగోలు చేయగా ఆయన ముఖంలో చిరునవ్వులు పూయడం వీడియోలో చూడొచ్చు. కారు నుంచి బయటకు వచ్చేందుకు వృద్ధుడు కష్టపడటం కనిపిస్తుంది. ఎట్టకేలకు కారు నుంచి బయటపడిన పెద్దాయన కలల కారును సొంతం చేసుకున్న ఆనందంలో గ్రౌండ్‌ను ముద్దాడటంతో పాటు నేలపై మూడు సార్లు గట్టిగా కొడతాడు. రిటైర్మెంట్ తర్వాత మీరు లంబోర్గిని కొనుగోలు చేస్తే..అని వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. ఈ భావోద్వేగ వీడియోకు ట్విట్టర్‌లో ఏకంగా 60 లక్షలకుపైగా వ్యూస్ లభించాయి. పెద్దాయన తాను కోరుకున్నది సాధించడం పట్ల నెటిజన్లు సంతోషం వ్యక్తం చేశారు.

## దివ్యాంగుడ్ని దుర్భాషలాడుతూ కొట్టిన జవాన్లు..



లక్నో: ఇద్దరు జవాన్లు ఒక దివ్యాంగుడిపై తమ ప్రతాపం చూపారు. నీరు అడిగినందుకు అతడ్ని దుర్భాషలాడటంతోపాటు కొట్టారు. ఒక వ్యక్తి తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 26 ఏళ్ల సచిన్ సింగ్, 2016లో ముంబైలో జరిగిన రైలు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. ప్రస్తుతం డియోరియా జిల్లాలోని ఒక రెస్టారెంట్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. అలాగే సిమ్ కార్డులు కూడా అమ్ముతూ జీవిస్తున్నాడు. కాగా, దివ్యాంగుడైన సచిన్ సింగ్ శనివారం రాత్రి మూడు చక్రాల వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. అయితే రోడ్డుపై ఒక తాబేలు కనిపించింది. దానిని తీసి సమీపంలోని గుడి వద్ద ఉన్న చెరువులో విడిచిపెట్టాడు. ఆ తర్వాత ఇంటికి ప్రయాణమయ్యాడు. మార్గమధ్యలో ఇద్దరు ప్రాంతీయ రక్షక్ దళ్ (పీఆర్డీ) జవాన్లను అతడు చూశాడు. తాబేలు పట్టుకున్న చేతుల నుంచి వాసన రావడంతో ఆ జవాన్లను నీరు అడిగాడు. మరోవైపు ఆ జవాన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచిన్‌ను తిట్టడటంతోపాటు కొట్టారు. అతడ్ని జైల్లో పెడతామని బెదిరించారు. ఒక మేడపై ఉన్న వ్యక్తి ఇదంతా చూశాడు. తన వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశాడు. ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఈ సంఘటన పోలీస్ అధికారుల దృష్టికి వెళ్లింది. దివ్యాంగుడి పట్ల అమానుషంగా ప్రవర్తించిన పీఆర్డీ జవాన్లను రాజేంద్ర మణి, అభిషేక్ సింగ్‌గా గుర్తించారు. వారిద్దరిని పోలీస్ అనుబంధ విధుల నుంచి తొలగించారు.

## పట్టుదలకు ప్రేమను జోడిస్తే..

## విజయం మీ సొంతం : మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : పట్టుదలకు ప్రేమను జోడించి చేసే ప్రతిపనిలో అద్భుతాలు సాధించవచ్చు అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని పద్మశాలి భవన్‌లో పద్మశాలీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ప్రతిభా పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. వివిధ రంసీపీఓ గూడా వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, న్యాయవాది కిరణ్ కుమార్, పెంటి సుదర్శన్‌ను మంత్రి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..కష్టపడకుండా ఏదీ రాదు. వచ్చినా నిలబడదన్నారు. తోటి వారికి సహాయ పడటం అనేది గొప్ప విషయం అని పేర్కొన్నారు. పన్‌కు స్థలాన్ని ఖారారు చేసి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులంతా, పట్టుదలతో కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా పట్టుదలతో చేసే పనిలో విజయం చేకూరుతుందన్నారు. పట్టుదలతో మల్లేష్ తయారు చేసిన ఆసు యంత్రం, తన తల్లి పడే కష్టంతో పాటు సమాజంలో ఎంతో మంది తల్లుల కష్టాలను తీర్చిందన్నారు. పట్టుదలతో చేసిన పని వల్లే మల్లేష్ కు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. మల్లేష్ విజయం నేటి యువతకు స్ఫూర్తి అన్న మంత్రి ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాల అన్నపూర్ణ , బీఆర్ యస్ రాష్ట్ర నాయకుడు గండూరి ప్రకాష్, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, పెండెం చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ గండూరి పావని, పెండెం వెంకటేశ్వర్లు, పెండెం పాండు, తదితరులు హాజరయ్యారు.

## సమాజాభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగులు

## భాగస్వామ్యం కావాలి : మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట : సమాజాభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వామ్యం అవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని జీవీవీ ఫంక్షన్ హాల్లో ఆర్టీసి ఉద్యోగి, టీఎంయూ సీనియర్ నాయకుడు బెల్లి నరసయ్య పదవీ విరమణ మహోత్సవం కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి నరసయ్య చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. 36 ఏళ్ల పాటు ఆర్టీసీకి సేవలందించి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విరామం తర్వాత కుటుంబానికి సమయం కేటాయించడంతోపాటు సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవడానికి విశ్రాంత ఉద్యోగులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవలో పాలుపంచుకోవడానికి తనతో కలిసి నడవాలని మంత్రి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ యువత ఫైంక్ లైన్ గడ్డ సందర్శన



**పెద్దపల్లి ( ప్రశ్న న్యూస్)** గోదావరిఖని మైనార్టీ యూత్ అన్ని మసీదులకు సంబంధించిన మైనార్టీ యువత ఫైంక్ లైన్ గడ్డ పైనఉన్నటువంటి ముస్లిం కబ్రిస్తాన్ ను సందర్శించారు. అక్కడున్నటువంటి ఓసీ5కు సంబంధించిన డంప్యాడ్ నుంచి వర్షం పడ్డప్పుడు వరద వచ్చి కబరిస్తాన్లో ఉన్నటువంటి అన్ని సమాధులు మొత్తం నీళ్లతో మునిగిపోయాయని వర్షం ఆగిపోయి మూడు రోజులు అయినప్పటికీ ఆ నీళ్లు మొత్తం నిల్వ ఉండడంవల్ల సమాధులు మొత్తం నీల్లమట్టం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణి యాజమాన్యంతో మున్సిపల్ అధికారులకు వారు విన్నవించుకుంటూ అక్కడ ట్రెంచ్ తీయడం కానీ చేసి ఆ నీళ్లు బయటకు పోయే విధంగా చర్యలు చేపట్టాలని మైనారిటీ యూత్ సభ్యులు డిమాండ్ చేశారు.

# హరీష్ రావు వ్యాఖ్యలు అర్ధరహితం

**– కేసీఆరే సమైఖ్యవాది**

**– బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి శిష్యుడు అని వీరిని నమ్మితే తెలంగాణా ప్రజలను కుదువబెట్టి తెలంగాణా ప్రజలను మోసం చేస్తారని తెలంగాణా వైద్య ఆరోగ్య, ఆర్ధిక శాఖా మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ కేసీఆరే తెలంగాణా సమైక్యవాదని తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ కు శిష్యుడని అందుకే ఎన్టీఆర్ పేరును తన కొడుకు ఐటీ శాఖ మంత్రికి తారక రామారావు అని పేరు పెట్టారని ఎద్దేవా చేశారు.తెలంగాణా వాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కొడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రగతి భవన్ లో ఎర్రతివాచీ పరిచి స్వాగతం పలికిన మీకు కిషన్ రెడ్డిని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. తెలంగాణా ఏర్పాటులో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పెద్దన్న పాత్ర పోషించిన విషయం హరీష్ రావు గుర్తెరగాలి అన్నారు. పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె కోసం వెతుకులాడి యువతను, విద్యార్థులను రెచ్చగొట్టి వందల కుటుంబాలలో చిచ్చుపెట్టి వందల ప్రాణాలను పొట్టన పెట్టుకొని సమైక్యవాదులను అక్కున చేర్చుకొని మంత్రి పదవులు కట్టబెట్టి ఉద్యమకారుల కుటుంబాలను అవమాన పరచిన మీరు బీజేపీని కిషన్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు.కెసిఆర్ కు తెలంగాణా రావడం మొదటి నుండి ఇష్టం లేదని తెలంగాణా ఉద్యమం పేరిట చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకోవాలని చూశారని అందుకే 2014లో తెలంగాణా బిల్లు పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో బిల్లుకు మద్దతుగా ఓటేయకుండ గైర్హాజరు అయ్యారని దీనివల్ల కెసిఆర్ సమైక్యవాదో బీజేపీ కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి పార్లమెంట్ లో బిల్లుకు మద్దతు తెలియజేయించిన కిషన్ రెడ్డి సమైక్యవాదో తెలంగాణా ప్రజలకు తెలుసన్నారు. బీజేపీని నమ్మితే తెలంగాణాను కుదువబెడుతారన్న హరీష్ రావు తెలంగాణా ఏర్పాటు అయ్యాక అయిదు లక్షల కోట్ల అప్పుజేసి తెలంగాణాను ఎవరు కుదువబెట్టారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలకు మద్దతు తెలియజేసిన బిఆరెస్ పార్టీ ఇప్పుడు విమర్శించడం రాజకీయ అవకాశావాదమేనని అన్నారు. రైతు చట్టాలు అమలు చేస్తే ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన రైతులకు లాభం చేకూరేది అన్నారు. గత సంవత్సర కాలము నుండి రెండు పంటలు నష్టపోయిన రైతులకు నయాపైసా నష్టపరిహారం ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని, రైతుబంధు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని అన్నారు. అవ్వ పెట్టదు అడుక్క తిననివ్వదు అన్న చందంగా తెలంగాణా ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు కర్రు కాల్చి వాత పెట్టనున్నారని అన్నారు. గతంలో కృష్ణా జలాలలో గోదావరి జలాలలో తెలంగాణా వాటా తెల్చాలని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన ముఖ్యమంత్రి అప్పనంగా వాటిని ఆంధ్రప్రదేశ్ కు మహారాష్ట్ర కు అప్పగించడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దశరథ లక్ష్మి పాల్గొన్నారు.

# కుషాయిగూడ కూరగాయల మార్కెట్ కి ఫ్రిజ్ బహుకరించిన బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా (ప్రశ్న న్యూస్)** కుషాయిగూడ మార్కెట్ కి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల సౌకర్యార్థం చల్లని నీటితో ఫ్రిజ్ నీ ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ కి ఎంతో మంది ప్రజలు వస్తారని వారికి తాగడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేసిన బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్,హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, ఎస్ రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సార అనిల్, జంపాల్ రెడ్డి, మార్కెట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్రమా కదన భేరికి కదం తొక్కుదాం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విద్యారంగంలో మార్పు కోసం, విద్యార్థుల్లో ఉద్యమ స్పూర్తిని నిత్యం రగిలిస్తూ, ప్రశ్నించే గొంతులను సమాజానికి అందించడం కోసం జ్ఞానం , శీలం , ఏకతలే ఆయుధాలుగా చేసుకున్న ఏబీవీపీ నింగి నేల ఉన్నన్ని రోజులు వర్ధిల్లాలని మనసారా ఆశిస్తూ ఎంతోమంది ఆశలు ,ఆంక్షలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ఇంటికో ఉద్యోగం ఏమన్నా ఏడిసే నాణ్యమైన విద్య కోసం పోరాడుదాం. సుపరిపాలన కోసం - విద్యార్థి ఉద్యమం ఆగష్టు 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మహా కదన భేరి కి రాష్ట్ర నలుమూలల నుండి తరలివెళ్దాం నేతికార్ శివ అన్నారు. రాష్ట్రంలో గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో విద్యా, వైద్యం,వ్యవసాయం , అన్ని రంగాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచిన విద్యా వ్యవస్థ బాగుపడింది లేదు, పేద విద్యార్థులకు న్యాయం జరిగింది లేదు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ శక్తులను పొలిమర చివరి దాకా తరిమికొడతా అని ప్రకంపనలు పలికి ఇప్పుడు కార్పొరేటు శక్తులకు కొమ్ముకాస్తూ పొలిమర చివరిదాకా కార్పొరేట్ విద్యాసంస్థల్ని విస్తరింప చేస్తూ పేద ప్రజల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్లా పీడుస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుంది. గతంలో కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యా అందిస్తామని ప్రగల్బాలు పలికిన ఈ రాష్ట్ర ప్రభుత్వం నేడు విద్యతో వ్యాపారం చేస్తూ అనుమతి లేకున్నా, పాఠశాలలు కళాశాలలు నడిపిస్తున్న ,వేలమంది విద్యార్థుల నుండి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది. గతంలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తామని దానికి 7000 కోట్లు కేటాయిస్తున్నామని అంగు ఆర్భాటం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ అభివృద్ధి ప్రకటనలకే పరిమితం అయింది తప్ప ఎక్కడ కూడా ఏ పాఠశాల అభివృద్ధికి నోచుకోలేదు. మళ్లీ మనబడి కార్యక్రమం చేత అభివృద్ధి అంటూ మరో కొత్త నాటకం తెరపైకి తెచ్చి 3500 కోట్లు కేటాయించి పాఠశాలలు అభివృద్ధి చేస్తామని చెప్పడం సిగ్గుచేటు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయకుండా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి చేతులు దులుపుకుంటే విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులు లేకుండా ఏ విధంగా నాణ్యమైన విద్య అందుతుంది. పెండింగ్‌లో ఉన్న 5300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మరియు యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న , అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో విద్యార్థులకు విద్యాపరంగ న్యాయం చెయ్యకుండ వారికి గొర్రెలు బర్రెలనిచ్చి బలి చేస్తుండు.ఆయన కొడుకులు, మనుమడు కాన్వెంట్లలో బడికి పోతుంటె రాష్ట్ర యువత బర్లకాడికి గొర్లకాడికి వెళ్ళాలా.? స్వయన రాష్ట్ర ముఖ్యమంత్రి మనవడే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేవు అనడం చుస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా విద్యరంగని బ్రష్టు పటించారో తెలుస్తుంది. ఈ మాటలు ఎవరో చెబితే గిట్టనివాళ్ళు , ప్రతిపక్షాల కుట్ర అని సర్దిచెప్పుకుంటారు, కానీ సాక్షాత్తు ముఖ్యమంత్రి మనవడు చెబితే నమ్మాలి కదా. మరి గత 9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరు.? ఈ దుర్భర పరిస్థితులకు కారణం ఎవరు.? ఆ పాఠశాలకు సంబందించిన నిధులను దుర్వినియోగం చేసింది ఎవరు? విద్యాశాఖ మంత్రి ఏం చేస్తున్నారు?

ఈ పాఠశాల వరకు ముఖ్యమంత్రి మనవడు తోటి విద్యార్థులతో కలిసి నిధులు సేకరించి మరమ్మతులు చేయించడానికి సహాయపడ్డాడు. మరి రాష్ట్రంలో ఇదే స్థితిలో ఉన్న మిగతా పాఠశాలల పరిస్థితి ఏమిటి. రాష్ట్రంలోని యూనివర్సిటీలలో బ్లాక్ గ్రాంట్స్ , అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, రానున్న రోజులలో మహోద్యమాన్ని తీసుకోనైనా ఈ ప్రభుత్వాన్నికి చర్మ గీతం పాడుతాం తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమంలో అలాగైతే యువత గడ్డిపూస సైతం గడపారలై కదిలినరో అదే స్ఫూర్తితో చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభకు లక్షలదిగా కదలిరండి అని పిలుపునిచ్చారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం సంతోషం: కార్పొరేటర్ శ్రావణ్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) విద్యా నిధి సహకార సంస్థ ఆధ్వర్యంలో పలువురు పేద, మెరిట్ ఉన్న విద్యార్థులకు కాలేజీ ఫీజులు అందించే కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు. దాదాపు 15 మంది విద్యార్థులకు 15 వేల రూపాయల చొప్పున చెక్కు రూపంలో వారి వారి విద్యాసంస్థల పేర రాసి అందించడం జరిగినది. తదుపరి సంస్థ నిర్వాహకులు చెక్కులు తీసుకున్న విద్యార్థులతో వారు బాగా చదువుకున్న తర్వాత మరింత మందికి సహాయం చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రాంబాబు గారు, నారాయణమూర్తి గారు, శివానంద్,శివరామ శాస్త్రీ,మండవ సీతారాం,విజయ్ శ్రీరంగం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బండి రమేష్



శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ గురు గోవింద్ సింగ్ కాలనీ మరియు జయశంకర్ కాలనీలో గత పది రోజులుగా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల కాలనీలో వరద నీటిలో మునిగి ఇళ్లల్లోకి నీరు చేరడంతో నిత్యవసర సరుకులు తడిచి పోవడం ప్రత్యక్షంగా చూసిన బండి రమేష్ చలించి పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ గత పది రోజులుగా ఎడతెరిపిలేని వర్షం కారణంగా లోతట్టు కాలనీలన్నీ డ్రైనేజీ మరియు వర్షపు నీటితో పొంగి పొర్లాయి ఇళ్లల్లోకి నీరు చేరటం వల్ల సామాగ్రితో పాటు అన్ని తడిచిపోయాయి తక్షణమే స్పందించి అన్ని చర్యలు తీసుకొని బాధితులను ఆదుకోవడం జరిగింది. ఇందులో భాగంగా జిహెచ్ఎంసి మున్సిపల్ సిబ్బంది మరియు వాలంటీర్స్ సేవలు అమోఘం ప్రాణ నష్టం లేకుండా కాపాడారు. కాలనీలో జరిగిన నష్టాన్ని ఎస్టిమేషన్ చేయించి తగిన చర్య తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమం సిల్వర్ మనీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ తో పాటు గంగారం సంగారెడ్డి, నర్సింగ్ రావు, మురళీధర్, దేవేందర్ రావు, సాయన్న, గురువు ముక్ సింగ్, సర్జన్ సింగ్, నాన్నక్ సింగ్, జస్విందర్ సింగ్ మరియు నార్ని సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జైస్ కిచెన్ రెస్టారంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ కాలనీ బీ బ్లాక్ లొ నూతనంగా ఏర్పాటు చేసిన జైస్ కిచెన్ రెస్టారంట్ ను ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన వెలిగించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి పూలబొకే ఇచ్చి స్వాగతం పలికారు. కార్పొరేటర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గం ఎంచుకొని 10 మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన సుమన్, మురుగన్ పెరుమల్లు, శ్రీనివాస్, జై కిషన్, నెల్సన్ లకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రంజిత్, సుధాకర్, కృష్ణ, విజయ్ కుమార్, సత్యనారాయణ, నిర్వహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారపు వాణిశ్రీని అభినందించిన మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్ : జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి హిమాచల్ ప్రదేశ్ ఐఐటీ మండిలో సీటు సాధించిన మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండల చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు నాగన్న, మహేశ్వరి దంపతుల కూతురు ధర్మారపు వాణిశ్రీని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉన్న ఊరు, కన్నతల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని ఆకాక్షించారు. అలాగే వీరి పెద్దమ్మాయి స్పందన కూడా లాస్ట్ ఇయర్ మెడిసిన్‌లో సీటు సాధించి ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదువుతున్న విషయం తెలుసుకొని ఇద్దరు పిల్లల్ని బాగా చదివిస్తున్నందుకు తల్లిదండ్రులను మంత్రి ఎర్రబెల్లి అభినందించారు.

# సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే చిరుమర్తి



నల్లగొండ : సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుగోటి సత్తయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె లింగయ్య, ఇటుకల రమేష్ చారి, బెల్లపు అశోక్,బెల్లపు కిరణ్, ఎండి మోసిన్, పల్లపు స్వామి, రూపని మురళి, 40 మంది గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గతంలో ఎన్నడూ జరుగని అభివృద్ధి జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ గెలువుడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడి కృష్ణయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్ రెడ్డి, మేడి రాజు, బీఆర్ ఎస్ అధికార ప్రతినిధి నర్ర భిక్షం రెడ్డి, 6వార్డు సభ్యులు నర్ర వెంకటరెడ్డి, దూదిగామ సతీష్, జాల ప్రకాష్, నందిపాటి హరీష్, అరుణ్, సిరిపంగి మధు, మేడి శివప్రసాద్, మేడి హరికృష్ణ, నందిపాటిశంకర్, సిరిపంగి హరికృష్ణ, అంజనపల్లి శివసాయి, నితిన్ తదితరులు ఉన్నారు.

# షూ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం.. ఎగిసిపడుతున్న మంటలు..



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉద్యోగ్ నగర్ ఏరియాలోని ఓ షూ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దాంతో ఆ ఫ్యాక్టరీ పరసర ప్రాంతాల్లో దట్టంగా పొగ వ్యాపించింది. ఆందోళనకు గురైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు.. అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. హుటాహుటిన ఫైర్ ఇంజిన్‌లతో ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. కాగా, షూ ఫ్యాక్టరీ తగులబడిపోతున్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా వీక్షించవచ్చు.

# సీఎం జగన్‌ది సిగ్గులేని జన్మ

- అద్దంకిలో లోకేశ్ వాడీవేడి ప్రసంగం
- అద్దంకి పులి అంటూ గొట్టిపాటి రవికుమార్ పై ప్రశంసల వర్షం
- బీసీల పాలిట జగన్ సైతాన్ లా మారాడని విమర్శలు
- టీడీపీ గెలిచాక అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలుపుతామని వెల్లడి





**అద్దంకి (ప్రశ్న న్యూస్)** బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. లోకేశ్ ఇవాళ అద్దంకిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు విశేష స్పందన లభించింది. లోకేశ్ తన పదునైన ప్రసంగంతో సీఎం జగన్, వైసీపీ నేతలపై విరుచుకుపడ్డారు. తీవ్ర పదజాలంతో అధికార పార్టీ నేతలను ఏకిపారేశారు.

### అద్దంకి మాస్ జాతర అదిరిపోయింది

అద్దంకిలో భారీ జనసందోహాన్ని చూస్తుంటే ఉత్సాహం రెట్టింపవుతోంది. అద్దంకిలో మాస్ జాతర అదిరిపోయింది. రెడ్డి రాజులు పాలించిన నేల అద్దంకి. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలు ఉన్న పుణ్యభూమి అద్దంకి. దేశం కోసం పోరాడిన ప్రకాశం పంతులు గారు నడిచిన నేల అద్దంకి. వరుసగా నాలుగు సార్లు మన పులి రవి గారిని గెలిపించిన నేల అద్దంకి. ఎంతో ఘన చరిత్ర ఉన్న అద్దంకి గడ్డపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

### జగన్ బీసీల పాలిట సైతాన్ గా మారాడు

మన జయహో బీసీ కార్యక్రమం చూసి జగన్ గజ గజా వణికిపోయాడు. గల్లీ నుండి ఢిల్లీ వరకూ వైసీపీ బీసీ నేతల్ని రంగంలోకి దింపి నన్ను తిట్టించాడు. కనీసం నన్ను తిట్టడానికైనా వైసీపీలో ఉన్న బీసీ నేతలకి మాట్లాడే అవకాశం ఇచ్చాడు అందుకు సంతోషం! 15 ఏళ్ల పిల్లాడు అమర్నాథ్ గౌడ్ ని కాళ్లు, చేతులు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెడితే వైసీపీ బీసీ నాయకులు ఏం అయ్యారు? 5వ తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం జరిగితే వైసీపీలో ఉన్న బీసీ నేతలు గొంతు విప్పలేదు. ఇప్పుడు ఏకంగా బీసీ సమాజాన్నే అవమానించాడు సైకో జగన్. బిడ్డని కోల్పోయిన ఒక తల్లిని, తమ్ముడ్ని కోల్పోయిన ఒక అక్కని, భర్తని కోల్పోయిన భార్యని, తండ్రిని కోల్పోయిన కొడుకుని జగన్ పెయిడ్ ఆర్టిస్టులు అని అవమానించాడు. ఆఖరికి కార్యక్రమం హోస్ట్ చేసిన బీసీ బిడ్డ ఉదయభాను గారిని కూడా ట్రోల్ చేసింది పేటీఎం గ్యాంగ్. ఆవిడ చేసిన తప్పేంటి?... ఒక బీసీ బిడ్డ గొంతు విప్పి మాట్లాడటం కూడా తప్పేనా? బీసీ వర్గానికి చెందిన బాధితులను పెయిడ్ ఆర్టిస్టులు, డ్రామా ఆర్టిస్టులు అనడానికి మనస్సు ఎలా వచ్చింది సైకో జగన్. జగన్ ది సిగ్గులేని జన్మ. ఒక్క బీసీ కుటుంబాన్ని ఆదుకున్నావా? ఒక్క బాధిత కుటుంబాన్ని పరామర్శించావా?

### జగన్ బటన్ బలహీనపడింది

జగన్ బటన్ వీక్ అయ్యింది. ఆయన బటన్ కి పవర్ లేదు. అమ్మ ఒడి బటన్ నొక్కి నెల రోజులైంది. అయినా డబ్బులు పడలేదు. తల్లిని, చెల్లిని గెంటేసినవాడికి రాష్ట్రంలో ఉన్న అమ్మల బాధలు తెలుస్తాయా? ఎన్నికల ముందు, ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మఒడి అన్నాడు. దానిని అర్ధ ఒడి చేశాడు. అధికారంలోకి వచ్చాక, షరతులు వర్తిస్తాయంటూ అంటూ ఒక బిడ్డకే అని అర్ధ ఒడి చేశాడు. రూ.15 వేలు ఇస్తానని అన్నాడు.



మెయింటెనెన్స్ పేరుతో రూ.2 వేలు కోసి రూ.13 వేలు ఇస్తాను అన్నాడు. ఇప్పుడు డబ్బులు లేకుండానే బటన్ నొక్కాడు. నెల రోజులు అవుతున్నా డబ్బులు పడటం లేదు.

### మన అద్దంకి పులి... గొట్టిపాటి రవి

అద్దంకిని అభివృద్ధి చేసింది టీడీపీ. ప్రకాశం పులి గొట్టిపాటి రవి గారు రూ.2000 వేల కోట్లతో అద్దంకిని అభివృద్ధి చేశారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేశాం. సింగరకొండలో ఐటీఐ కాలేజ్, ఇండోర్ స్టేడియం నిర్మించాం. అద్దంకి ప్రజల దాహం తీర్చేందుకు 80 కోట్లతో శాశ్వత తాగునీటి పథకం ఏర్పాటు చేశాం. రైతులు పండించిన పంట దళారుల చేతికి వెళ్లకుండా రైతులే అమ్ముకునే విధంగా అన్న గారి సంత ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోనే ఎక్కువ సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చింది అద్దంకికే.

### వైసీపీ వచ్చాక అద్దంకి అనాథలా మారింది

వైసీపీప్రభుత్వం వచ్చిన తరువాత అద్దంకి పరిస్థితి ఏంటి? అద్దంకి ప్రజలంటే జగన్ కి కోపం అందుకే అద్దంకిని అనాథగా వదిలాడు. పెద్ద సైకోని చూసి పిల్ల సైకోలు రెచ్చిపోతున్నారు. పిల్ల సైకోల ఇసుక దోపిడీ ఏ రేంజ్ లో ఉందో తెలుసా గుండ్లకమ్మ డ్యామ్ గేట్లు కొట్టుకుపోయి ఏడాది అయ్యింది. గేట్లు బిగిస్తే ఇసుక దోపిడీ సాధ్యం కాదని గేట్లు పెట్టడం లేదు. పిల్ల సైకోల కక్కుర్తి వలన గుండ్లకమ్మ నదిపై ఆధారపడిన 13 గ్రామాల మత్స్యకారులు రోడ్డున పడ్డారు. సెంటు స్థలాల్లో భారీ స్కాం చేశారు పిల్ల సైకోలు. ఎకరం రూ.10 లక్షలకు కొని ప్రభుత్వానికి రూ.27 లక్షలకు అమ్మేశారు. దేవుడ్ని కూడా వదలలేదు. సింగరకొండ పుణ్యక్షేత్రంలో కాంట్రాక్టు పోస్టుల దగ్గర నుండి, షిఫ్ట్ ఆపరేటర్, వాచ్ మన్, అంగన్వాడీ పోస్టుల వరకూ ప్రతి ఉద్యోగానికి ఒక రేటు పెట్టి అమ్మేస్తున్నారు పిల్ల సైకోలు. గ్రానైట్ యజమానులను బెదిరించి లారీకి రూ.10 వేలు వసూలు చేస్తున్నారు పిల్ల సైకోలు.

### అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలుపుతాం

జగన్ పనైపోయింది. 2024లో గెలిచేది టీడీపీనే. అద్దంకిలో భారీ మెజారిటీతో మన పులి రవి గారిని గెలిపించండి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలుపుతాం. వైవీ సుబ్బారెడ్డి గారి తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన పోలిరెడ్డి కొరిశపాడు లిఫ్ట్ ప్రాజెక్ట్ జగన్ పూర్తి చెయ్యలేదు. టీడీపీ గెలిచిన వెంటనే ఆ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం. ఆపేసిన భవనాశి రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. గుండ్లకమ్మ బ్రిడ్జ్ పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. కొత్త బ్రిడ్జ్ నిర్మిస్తాం. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు అన్ని మౌలిక వసతులతో కాలనీలు ఏర్పాటు చేస్తాం.

### మన పులి ఎక్కడా తగ్గలేదు

అద్దంకి ప్రజల కోసం పోరాడినందుకు రవి గారిని వేధించారు. సమస్యలు పరిష్కరించమని ప్రశ్నించినందుకు వెంటాడారు. అయినా మన పులి తగ్గుతుందా? ఒక్కటే చెప్పాడు ఫ్లూటు జింక ముందు ఊదు పులి ముందు కాదని. వైసీపీ ఇప్పటికే వెంటిలేటర్ పై ఉంది ఇలాంటి పరిస్థితుల్లోనూ వైసీపీ నేతలు సవాళ్లు విసరడం సిల్లీగా ఉంది.

# ట్యాంక్ బండ్‌పై కారు బీభత్సం

## - హుస్సేన్ సాగర్ రెయిలింగ్‌ను ఢీకొట్టి సగం కారు గాలిలోనే



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఓ కారు బీభత్సం సృష్టించింది. ట్యాంక్ బండ్ పై ఎన్టీఆర్ మార్గ్ లో వేగంగా దూసుకొచ్చిన కారు అదుపు తప్పి హుస్సేన్ సాగర్ రెయిలింగ్ ను ఢీకొట్టింది. కారు ఉన్న వేగానికి రెయిలింగ్ పడిపోయింది. దూసుకొచ్చిన కారు రెయిలింగ్ ను ఢీకొట్టి అక్కడే నిలిచి పోయింది. వెనక రెండు చక్రాలు ట్యాంక్ బండ్ పై ఉండగా.. ముందు ఉన్న రెండు చక్రాలు గాలిలో వేలాడాయి. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఎయిర్ బ్యాగ్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. ట్యాంక్ బండ్ పై ఎన్టీఆర్ మార్గ్ లో ఆదివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఆ దారిలో వేగంగా దూసుకెళ్తున్న కారు ఒక్కసారిగా అదుపు తప్పి హుస్సేన్ సాగర్ వైపు మళ్లింది. ఫుట్ పాత్ పైకి దూసుకెళ్లి, సాగర్ రెయిలింగ్ ను బలంగా ఢీకొట్టింది. తృటిలో కారు సాగర్ లో పడిపోయేది కానీ రెయిలింగ్ వల్ల సగంలో ఆగిపోయింది. ఫుట్ పాత్ ను కారు ఢీకొట్టిన వెంటనే లోపల ఉన్న ఎయిర్ బ్యాగ్ తెరచుకోవడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం తర్వాత వారిద్దరూ కారును అక్కడే వదిలేసి పరారయ్యారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో అతి వేగంగా కారు నడపడమే ప్రమాదానికి కారణం అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సొంత పార్టీ నేత కామెంట్లపై
# కిషన్ రెడ్డి కీలక స్టేట్‌మెంట్

- సోయం బాపూరావు వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందన
- అవి అతని వ్యక్తిగతమని పార్టీకి సంబంధం లేదని స్పష్టం
- జనగామలో ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని లంబాడీలపై బీజేపీ ఎంపీ సోయం బాపూరావు చేసిన సంచలన వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. అయితే భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను సందర్శించేందుకు కిషన్ రెడ్డి జనగామ వెళ్లగా బాపూరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం నాయకులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి సోయం బాపూరావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆయన వ్యక్తిగతమని వాటితో పార్టీకి ఎలాంటి సంబంధం లేదంటూ కీలక స్టేట్ మెంట్ ఇచ్చారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని భారత రాజ్యాంగంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో ఎస్టీలకు రిజర్వేషన్లు రాకుండా తొమ్మిది ఏళ్లుగా వాళ్లకు అన్యాయం చేసిన చరిత్ర కేసీఆర్ సర్కారుదేనని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాగా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. వీలైతే ఎన్నికల ముందే పెంచడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే గత వారం రోజులుగా రాష్ట్రంలో కురిసిన వర్షాలకు అనేక జిల్లాల్లో ప్రజలు చాలా నష్టపోయారని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. పంటలు నాశనమయ్యాయని పశువులు కొట్టుకుపోయాయని రోడ్లు కూడా ఎక్కడికక్కడ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులను సాయం చేసేందుకు బీజేపీ బృందాలు ఆయా కేంద్రాలలో పర్యటించనున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇదే విషయమై కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ఏర్పడిన వరద పరిస్థితులను వివరించామని తెలిపారు. త్వరలోనే కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపిస్తామని అమిత్ షా చెప్పినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర బృందం తెలంగాణ కు చేరుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిపోర్ట్ తీసుకుంటారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు కిషన్ రెడ్డి.

## 50 మందితో వెళ్తున్న బస్సు ఇంజిన్‌లో మంటలు.. డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రమాదం..



థానే: ఓ ప్యాసింజర్ బస్సు 50 మంది ప్రయాణికులతో వెళ్తుండగా ఆ బస్సు ఇంజిన్‌లో సడెన్‌గా పొగలు రావడం మొదలైంది. అది గమనించిన డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందకు దించుతుండగానే ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. కానీ ప్రయాణికులంతా ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డారు. మహారాష్ట్రలోని థానే సిటీలో ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. థానే మున్సిపల్ కార్పొరేషన్ ఆ కార్పోరేషన్ ప్రజల సౌకర్యార్థం కొన్ని బస్సులను నడుపుతున్నది. ఈ క్రమంలోనే శనివారం ప్రయాణికులతో వెళ్తున్న మున్సిపల్ కార్పోరేషన్ బస్సు ప్రమాదానికి గురైంది. థానే సిటీలో సెంట్రల్ గ్రౌండ్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో తృటిలో పెనుముప్పు తప్పింది. బస్సు ఇంజిన్‌లో మంటలు చెలరేగుతున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## సెలవులపై ఇంటికి వచ్చి.. కనిపించకుండా పోయిన సైనికుడు



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో సెలవులపై ఇంటికి వచ్చిన ఓ సైనికుడు అదృశ్యమయ్యాడు. అతని జాడకోసం కుటుంబీకులు వెతకగా.. జవాన్ కారులో వారికి రక్తపు మరకలు, చెప్పులు కనిపించాయి. ఎవరో తమ కుమారుడిని ఎత్తుకువెళ్లారని పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, ఆర్మీ ముమ్మరంగా గాలింపు చేపట్టాయి. కుల్గామ్ జిల్లాలోని అచతల్ ప్రాంతానికి చెందిన 25 ఏండ్ల జావేద్ అహ్మద్ వానీ ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా లడఖ్‌లోని లేహ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సెలవులపై ఇంటికి వచ్చిన అతడు.. శనివారం తన కారులో నిత్యావసరాలు కొనుగోలుచేయడానికి చొవల్‌గామ్ వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో పరన్వాల్ సమీపంలో అతని కారును గుర్తించారు. కారుకు లాక్ వేయకపోగా.. అందులో జావేద్ చెప్పులు, సీటుపై రక్తపు మరకలు కనిపించాయి. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. అతని జాడకోసం ఆర్మీ, పోలీసులు ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆదీనంలోకి తీసుకుని జల్లడపడుతున్నారు.

## మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి.. అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేత




మాస్కో: రష్యా రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి కలకలం సృష్టించింది. ఆదివారం ఉదయం రెండు డ్రోన్లు మాస్కోలోని రెండు కమర్షియల్ భవనాలపై దాడిచేశాయి . అప్రమత్తమైన సైన్యం వాటిని కూల్చివేసింది. దాడి అనంతరం మాస్కో అంతర్జాతీయ విమానాన్ని మూసివేశారు. దీంతో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. డ్రోన్ల దాడిలో రెండు భవనాలు ధ్వంసమయ్యాయని, ఎవ్వరూ గాయపడలేదని రక్షణ శాఖ ప్రకటించింది. ఒక డ్రోన్‌ను మాస్కో రీజియన్‌లోని ఒడింస్తోవో జిల్లాలో కూల్చివేశామని వెల్లడించింది. మరో రెండు ఆఫీస్ కాంప్లెక్స్‌లో దూసుకుపోయాయని చెప్పింది. దీనిని ఉగ్రవాద దాడిగా అభివర్ణించింది. ఇది ఉక్రెయిన్ పనేనని ఆరోపించింది. రాత్రి సమయంలో ఉక్రెయిన్ డ్రోన్లు మాస్కోపై దాడికి పాల్పడ్డాయని నగర మేయర్ సెర్గీ సోబ్యానిన్ చెప్పారు. దీంతో రెండు భవనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని టెలిగ్రామ్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఉక్రెయిన్ సరిహద్దు నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాస్కో, దాని పరిసరాలపై చాలా అరుదుగా దాడులు జరుగుతూ ఉంటాయి. అయితే గతంలో కూడా ఉక్రెనియన్ డ్రోన్సు రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై సంచరించిన విషయం తెలిసిందే.

## 50 లక్షలు పెట్టి ఫార్చ్యూనర్ కొన్న టమాటా రైతు



కౌడిపల్లి, మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్‌నగర్ గ్రామానికి చెందిన రైతు బాన్సువాడ మహిపాల్‌రెడ్డి టమాటా పండించి వచ్చిన ఆదాయంతో టయోటా ఫార్చ్యూనర్ కారు కొన్నాడు. ఈ కారు తాళం చెవిని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శనివారం మహిపాల్‌రెడ్డికి అందజేశారు. శామీర్‌పేటలో కూరగాయల సాగు సంఘం ఆధ్వర్యంలో టమాటా రైతు మహిపాల్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. మహిపాల్‌రెడ్డి 8 ఎకరాల్లో టమాటా పంట పండించి, సుమారుగా రూ.3 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించాడు. రూ.50 లక్షల టయోటా ఫార్చ్యూనర్ కారు కొని రాష్ట్రంలోనే సంచలనం సృష్టించాడు.

## నెల్లూరు జిల్లాలో ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన ప్రమాదం



అమరావతి : ఏపీలోని నెల్లూరు జిల్లాలో ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఆదివారం తెల్లవారుజామున నెల్లూరు జిల్లా కావలి -బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రైల్వే ట్రాక్ పై రెండు మీటర్ల రైలు పట్టా ముక్కను అడ్డు పెట్టారు. అదే సమయంలో అటుగా వచ్చిన నర్సాపురం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలు పట్టా ముక్కను ఢీ కొట్టగానే అది దూరంగా పడిపోయింది. దీంతో ప్రమాదం తప్పిందని రైల్వే అధికారులు వెల్లడించారు. అయితే ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు వివరించారు.

# మేరీ మాటి మేరా దేశ్

కొత్త ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌవించుకునేందుకు ఈ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా అమరవీరుల గౌరవార్థం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.'అమృత్ మోహత్సవ్' ప్రతిచోటా ప్రతిధ్వనించడం, ఆగస్ట్ 15 సమీపంలో.. దేశంలో పెద్ద ప్రచారం 'మేరీ మతి మేరా దేశ్' ప్రారంభించబడుతుందని ఆయన అన్నారు. 'అమరవీరులకు గౌరవ సూచకంగా దేశంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలను ఏర్పాటు చేస్తాం. దీంతోపాటు అమృత్ కలశ యాత్ర పేరుతో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 7500 కలశాల్లో మట్టి, మొక్కలను సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్థూపం పక్కనే అమృత్ వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని నిర్మించనున్నాం' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఏక భారత్ శ్రేష్ఠ్ భారత్‌కు ప్రతీకగా ఈ అమృత్ వాటిక నిలుస్తుందని ప్రధాని చెప్పారు. అకాల వర్షాల కారణంగా దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో సంభవించిన వరదల్లో చిక్కుకున్న వారిని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడిన తీరును ప్రధాని మోడీ అభినందించారు. తన రేడియో ప్రసంగంలో, మోడీ గత కొన్నేళ్లుగా హజ్ విధానంలో ప్రభుత్వం చేసిన మార్పులను కూడా ప్రశంసించారు. ఇప్పుడు ఎక్కువ మంది ప్రజలు వార్షిక తీర్థయాత్రకు వెళ్ళే అవకాశాన్ని పొందుతున్నారని అన్నారు.

# రంగంలోకి దిగిన చంద్రబాబు

సందర్శించనుండగా.. అనంతరం నందికొట్కూరులో బహిరంగ సభ నిర్వహిస్తారు. ఆ తర్వాత అదే రోజు మచ్చుమర్రి ఎత్తిపోతల పథకం సందర్శనతో పాటు ఆలూరులో రాత్రి బస చేయనున్నారు. ఇక ఆగస్టు 2న మాల్యాల ఎత్తిపోతల పథకం, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నందికొట్కూరు గోరకల్లు రిజర్వాయర్ పనులను చంద్రబాబు పరిశీలిస్తారు. అనంతరం పాణ్యం, బనగానపల్లి, కోవెలకుంట్లలో పర్యటించనుండగా.. జమ్మలమడుగులో రాత్రి బస చేస్తారు. అలాగే ఆగస్టు 3న గండికోట రిజర్వాయర్, పైడిపాలెం రిజర్వాయర్ పరిశీలించి అనంతపురంలో రాత్రి బస చేస్తారు. ఆగస్టు 4న అమిద్యాలలో బిందు సేద్యం ప్రాజెక్టు, ఒంటిమెట్ట వద్దజీడిపల్లి-బీటీపీ కాలువ, ఆత్మకూరు సమీపంలో జీడిపల్లి-పేరూరు కాలువ పనులను పరిశీలించనున్నారు. నాలుగు రోజుల పాటు రాయలసీమలో చంద్రబాబు పర్యటించనుడగా.. పార్టీ శ్రేణులు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలకు కొద్ది నెలలు మాత్రమే సమయం ఉండటంతో రాయలసీమలో చంద్రబాబు పర్యటన రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే రాయలసీమలో నారా లోకేష్ పాదయాత్ర ముగిసి ప్రకాశం జిల్లాకు చేరుకుంది. ప్రస్తుతం అద్దంకి నియోజకవర్గంలో జరుగుతుండగా.. త్వరలో పల్నాడు జిల్లాలో లోకేష్ పాదయాత్ర అడుగుపెట్టనుంది. రాయలసీమలో లోకేష్ పాదయాత్ర ముగియడంతో ఇప్పుడు అక్కడ చంద్రబాబు పర్యటన పెట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# ఆపరేషన్ ఆకర్ష్ తో ప్రధాన పార్టీలు తలమునకలు

ఆకర్ష్ విషయంలో బీఆర్ఎస్ వైఖరి మాత్రం కాస్త భిన్నంగా ఉంది. చాప కింద నీరులా ఇతర పార్టీల నేతలను ఆహ్వానించే పనిలో ఉన్నారు కేసీఆర్. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా, మెదక్ జిల్లా నుంచి కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ తో టచ్ లో ఉంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి పార్టీలో చేరిన వారికి కుదిరితే ఎమ్మెల్యే టికెట్ లేదా ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చేందుకు కేసీఆర్ సిద్దంగా ఉన్నాడనే టాక్ రావడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అసంతృప్త నేతలు, సీటు దక్కని వారంతా బీఆర్ఎస్ గూటికి చేరేందుకు రెడీగా ఉన్నారని విశ్వాసనీయ సమాచారం. ఇలా మొత్తానికి ఆపరేషన్ ఆకర్ష్ విషయంలో మూడు పార్టీలు కూడా దూకుడుగానే ఉన్నాయని సమాచారం.

# 163 మంది సీఐలు ట్రాన్స్ ఫర్

ఇన్‌స్పెక్టర్లను బ163 మంది సీఐలు ట్రాన్స్ ఫర్‌దిలీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ సోషల్ మీడియాలో ఈ వివరాలు పోస్ట్ చేశారు. బదిలీ అయిన పోలీసులు వారి కొత్త ప్రదేశాలలో రిపోర్టు చేయాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల హైదరాబాద్ సిటీ పోలీసు రీ ఆర్గనైజేషన్ అనంతరం ఈ స్థాయిలో బదిలీలు జరగడం పెద్ద విషయం అన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా, ఇతర కీలక పోస్టులకు ఇన్స్ పెక్టర్లను నిర్ణయించారు. సీఐల బదిలీ అనంతరం అందరు ఇన్‌స్పెక్టర్లు, పై స్థాయి అధికారులతో సీపీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఇతర పోలీసు విభాగాల నుంచి పలువురు కొత్త అధికారులకు పోస్టింగ్ ఇచ్చినందున, మెగా సిటీ పోలీసింగ్ ప్లాన్‌లో భాగంగా చేసిన మార్పుల గురించి ఆయన వారికి వివరించారు. సీఐలకు బదిలీ అనంతరం పరిస్థితులు, పాలనాపరమైన సమస్యల గురించి వివరించారు. అప్పగించిన పనులకు ఏ లోపం లేకుండా చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో వారి సహకారం మరువలేనిది అన్నారు. హైదరాబాద్ పోలీసింగ్‌పై త్వరగా అవగాహన పెంచుకుని మంచి సేవలు అందించాలని సీపీ ఆనంద్ నూతన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఇన్‌ఫ్రా, మ్యాన్ పవర్, కొత్త యూనిట్లు లాంటి అన్ని విధాలుగా నగర పోలీస్ వ్యవస్థలో మార్పులు చేశామన్నారు.

# కులవృత్తులకు చేయూత

కులవృత్తుల ప్రోత్సహం కోసం ఆదివారం రూ.1 లక్ష చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇస్తున్న రూ.లక్ష బీసీబంధుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సిద్దిపేట నియోజకవర్గంలో 300 మంది లబ్ధిదారులకు రూ.1 లక్ష చెక్కులను ఆయన అందజేశారు. ఇది ఆరంభమని, బీసీల సంక్షేమం ఆర్థిక చేయూత కోసం ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. కులవృత్తులను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఇందులో భాగంగా బీసీలలో కుల వృత్తులు, చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు రూ.లక్ష గ్రాంట్ ను సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని చెప్పారు.

అర్హులైన వారందరికీ దశల వారీగా అందిస్తామన్నారు మంత్రి హరీష్. గత ప్రభుత్వాలు బీసీలకు 60శాతం సబ్సిడీ, బ్యాంకులు 40శాతం అని బ్యాంకు లింక్ పేరిట కొర్రీలు పెట్టేదన్నారు. లోన్ షూరిటీ కోసం చెప్పులు అరిగేలా తిరిగినా అందరికీ ప్రయోజనం చేకూరేది కాదని చెప్పారు. ఇవన్నీ తెలిసిన నేత కనుకే సీఎం కేసీఆర్ బీసీలకు, రైతులకు కానీ ఎలాంటి షూరిటీ, డాక్యుమెంట్స్ లేకుండా నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో చెప్పిన మేరకు నగదు జమ చేస్తున్నారని పేర్కొన్నారు. రజకులు, నాయి బ్రాహ్మణులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వైన్స్ లో రిజర్వేషన్లతో పాటు గీత కార్మికులకు లైసెన్స్ ఆటో రెన్యూవల్ చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులు సిద్దిపేట నుంచి ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం సాధించుకున్నాక 300 బిసి రెసిడెన్షియల్ హాస్టల్స్ ఏర్పాటయ్యాయి. సిద్ధిపేటకు వారం రోజుల్లో డిగ్రీ బిసి రెసిడెన్షియల్ విద్యా సంస్థ తీసుకువస్తానని మంత్రి హరీష్ ప్రకటించారు. అన్ని కులాలు, వర్గాల వారి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పలు పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా కొనసాగిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ముందుకు సాగుదామన్నారు.

# పీఎస్ఎల్వీ సీ-56 ప్రయోగం విజయవంతం

పీఎస్ఎల్వీని ప్రయోగించారు. షార్ లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగాన్ని చేపట్టారు. పీఎస్ఎల్వీ వాహక నౌకకు సంబంధించి ఈ ఏడాది ఇది రెండో ప్రయోగం కాగా... మొత్తం మీద పీఎస్ఎల్వీ సిరీస్ లో 58వ మిషన్ కావడం గమనార్హం. ప్రయోగం విజయవంతమయిన తర్వాత శాస్త్రవేత్తలను ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయోగం విజయవంతం అయిందని, రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించామని చెప్పారు. సెప్టెంబర్ లో మరో పీఎస్ఎల్వీ ప్రయోగాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. అది కూడా పూర్తిగా కమర్షియల్ మిషన్ అని చెప్పారు.

# మరిది కళ్లలో ఆనందమే టార్గెట్

వైసీపీ నేతలు ఘాటుగా సమాధానమిస్తున్నారు. అందులోనూ పొలిటికల్ పంచ్‌లు వేయడంలో వైసీపీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి స్టైలే వేరు. వైసీపీపై వరసపెట్టి విమర్శలు చేస్తున్న ఏపీ బీజేపీ చీఫ్‌కు పొలిటికల్ కౌంటరిచ్చారు. బీజేపీ అంటే బాబు జనతా పార్టీ కాదు అంటూ ఎద్దేవా చేశారు.

మీ నాన్నాగారు(ఎన్టీఆర్) మహానటులు.. మీరు(పురంధేశ్వరి) కాదనుకున్నాం అంటూ పొలిటికల్ పంచ్ విసిరారు. 2013లో పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సందర్భంగా పురందేశ్వరి నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పుందేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. అందులో 'వెన్నుతట్టి ప్రొత్సహించిన నాయకురాలు, కాంగ్రెస్ అధినేతి సోనియా గాంధీకి, లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ పత్రికా ప్రకటనలు సైతం చేశారు.

దానిని ఉద్దేశించి ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'అమ్మా, పురందేశ్వరిగారు.. బీజేపీ అంటే "బాబు జనతా పార్టీ" కాదు! బాబుది స్క్రిప్ట్.. వదినది డైలాగ్! తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమ మరిది కళ్లలో ఆనందమే టార్గెట్, మీ నాన్నగారు మహానటులు, మీరు కాదనుకున్నాం. పార్లమెంటులో ఎన్టీఆర్ విగ్రహం పెట్టినప్పుడు సోనియాకు ధన్యవాదాలు పలికిన మీరు అదే ఉత్సాహంతో ఇప్పుడు బీజేపీలో జీవిస్తున్నారంటే మీ నటనాకౌశలాన్ని అభినందించాల్సిందే!' అంటూ ఘాటుగా కామెంట్స్ పెట్టారు. అప్పుడు పురందేశ్వరి వార్తా పత్రికల్లో ఇచ్చిన ప్రకటనను సైతం అటాచ్ చేశారు.

# పాకిస్థాన్‌లో బాంబు పేలుడు

సమీపంలోని హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. భద్రతా సిబ్బంది ఈ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. జమియత్ ఉలేమా ఇ ఇస్లాం అసలు పేరు జమియత్ ఉలేమా ఇ హింద్. 1919లో బ్రిటిష్ ఇండియాలో దీన్ని ఏర్పాటు చేశారు. షబ్బీర్ అహ్మద్ ఉస్మానీ మరణానంతరం ఆయన సన్నిహితుడైన జాఫర్ అహ్మద్ దీని బాధ్యతలు చేపట్టారు. 1962లో ముఫ్తీ మహ్మద్ ఈ పార్టీ అమీర్ అయ్యారు. 1980 వరకు ముఫ్తీ మహ్మదే ఆ బాధ్యతలను నిర్వర్తించారు. ముఫ్తీ మరణానంతరం పార్టీ ముక్కలైంది. ముహ్మద్ జియా ఉల్ హక్ కాలంలో పార్టీ పేరును జమియత్ ఉలేమా ఇ ఇస్లాంగా మార్చారు. 1953లో జరిగిన అహ్మదియ వ్యతిరేక అల్లర్లు, 1974లో చోటు చేసుకున్న షియా వ్యతిరేక ఘర్షణల్లో ఈ పార్టీ చురుకైన పాత్ర పోషించింది. పాకిస్థాన్‌లో స్వచ్ఛమైన ఇస్లాంను స్థాపించాలనేది జిహాద్‌కు మద్దతు పలికే ఈ పార్టీ ప్రధాన అజెండా.

# పొంచి ఉన్న పెను ముప్పు


34 నుంచి 84 మీటర్ల లోతులో మూడు సరస్సులు ఏర్పడి వరదలు ముంచెత్తవచ్చని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డెహ్రాడూన్ లోని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియోలజీ శాస్త్రవేత్తలు చేపట్టిన ఈ అధ్యయన ఫలితాలను జర్నల్ అన్నాల్స్ ఆఫ్ గ్లేసియోలజీలో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ ప్రచురించింది. అధ్యయనంలో భాగంగా 1971 నుంచి 2021 మధ్య 50 ఏళ్ల ఉపగ్రహ చిత్రాలను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. పశ్చిమ హిమాలయాల్లోని దక్షిణ జన్‌స్కార్ శ్రేణిలో భాగమైన సురు నదీలోయలోని భారీ హిమానీనదాల్లో పరకాచిక్ ఒకటి. ఇది, లడఖ్‌లో జన్‌స్కార్ పర్వతశ్రేణిలో విస్తరించి ఉంది. అయితే, ఈ హిమానీనదం 1971-1999 మధ్య 28 ఏళ్ల కన్నా.. 1999-2021 మధ్య 22 ఏళ్లలో ఆరు రెట్లు వేగంగా కరిగిపోయినట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. అంతేకాదు, 2015 నుంచి 2021 మధ్య ఏడాదికి 20.5 మీటర్ల చొప్పున కరిగిపోయినట్టు అధ్యయనంలో వెల్లడయ్యింది. గత 50 ఏళ్లలో (1971 నుంచి 2021) హిమానీనదం ఎంతవేగంగా కరిగిపోతుందో తెలుసుకోడానికి శాటిలైట్ డేటాను వినియోగించారు. విపరీతంగా వాతావరణం వేడెక్కుతుండటం వల్ల భౌగోళిక మార్పులు సంభవించి హిమానీనదాలు కరిగిపోతున్నాయని అధ్యయనం పేర్కొంది. దీనివల్ల కొత్తగా సరస్సులు ఏర్పడటం, ఉన్న సరస్సులు విస్తరించి వరదలు సంభవించే ప్రమాదం ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. హిమానీ నదం భూమిని కోసివేయడం అంటే అక్కడ ఉన్న భూమి కోతకు గురై హిమానీ నదం కరిగిపోవడానికి దారి తీయగా ఆ లోటును హిమానీ నదం భర్తీ చేస్తుంది. హిమనీనదం కరిగిపోయి సరస్సు ఏర్పడటానికి వీలున్న మూడు లోతైన ప్రాంతాలను శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈ సరస్సులు ఒక్కోటి 43 నుంచి 270 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. 'జన్‌స్కార్ శ్రేణిలో హిమానీనదం వేగంగా కరిగిపోవడానికి రెండు కారణాలు ఉన్నాయి.. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఆ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు మొదటిది ఇతర హిమానీనదాల కంటే ఇవి తక్కువ ఎత్తులో ఉండటం మరో కారణం' అని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ శాస్త్రవేత్త డాక్టర్ మెహతా అన్నారు. 1999-2000లో దిగువ అబ్లేషన్ జోన్‌లో ఉపరితల మంచు మందం 45 మీటర్లుగా ఉందని ఇది 2020-21 నాటికి 32 మీటర్లకు తగ్గిపోయిందని అధ్యయనం వివరించింది. 'మేము ఉపయోగించిన నమూనాల ప్రకారం హిమానీనదం సమీపంలో మూడు ప్రోగ్లాసియల్ సరస్సులు ఏర్పడే అవకాశం ఉంది. ఇది రెండు సమస్యలను కలిగిస్తుంది.. నీటి పరిమాణం ఎక్కువగా ఉంటే, హిమానదీయ సరస్సు విస్ఫోటనం సంభవించే అవకాశం ఉంది సాధారణంగా లడఖ్ జనసాంద్రత తక్కువగా ఉండగా హిమానీనదానికి సమీపంలో గ్రామాల సమూహం ఉంది.. దీనికి కార్గిల్ కేవలం 80 కిలోమీటర్ల దూరంలో ఉంది' అని మెహతా చెప్పారు.

# ములుగులో జలవిలయం

చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగుపోస్తుండగా 75 చెరువులు తెగిపోయాయి. ఈ జలవియానికి జిల్లావ్యాప్తంగా 16 మంది వరదలలో గల్లంతు కాగా ఇప్పటివరకు 13 మంది మృతదేహాలు దొరికాయి.కాగా ములుగు జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో స్వయంగా పర్యటించిన సత్యవతి రాథోడ్ భాదితులకు భరోసా ఇచ్చారు. ప్రజలు ఎవరు అధైర్య పడకూడదని అధికారులంతా అందుబాటులోనే ఉన్నారని తెలిపారు. అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా చోటుచేసుకున్న పరిస్థితులపై మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులతో సమీక్షించారు. ముంపు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి 5450 మందికి పది రోజుల పాటు భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. వరద ప్రభావం తగ్గటంతో ప్రభావిత ప్రాంతాలను బురద కమ్మేయటంతో రాజమండ్రి నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను రప్పించి.. మేడారం, కొండాయి, దొడ్ల మల్యాల ఇతరత్ర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. పకృతి వైపరీత్యాల పరిహారం కింద ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు నష్టపరిహారంతో పాటు రేపు జరగనున్న కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రితో చర్చించి పరిహారం పెంపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు.జిల్లాలో 58 గ్రామాలకు విద్యుత్ నిలిచిపోగా 40 గ్రామాలకు విద్యుత్ సరఫరా పునర్ధరించినట్టు మంత్రి తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న మిగతా 18 గ్రామాలకు కూడా విద్యుత్ అందించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో వరి నాట్లు వేయడం ఆలస్యమైనందు వల్ల పంటలు పెద్దగా దెబ్బతినలేదని కానీ చాలా చోట్ల వరదల వల్ల పొలాల్లో ఇసుకమేటలు వేసినట్టు తెలుస్తోందన్నారు. అధికారుల నివేదిక ప్రకారం సీఎం దృష్టికి తీసుకుపోయి వాటికి కూడా పరిహారం చెల్లిస్తామన్నారు. ముంపు ప్రాంత ప్రజలకు కావల్సిన అన్ని రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేశామని అవసరమైతే పరిస్థితులను బట్టి కొనసాగిస్తామని మంత్రి సత్యవతి తెలిపారు. ఆగస్టు ఒకటి, రెండు తేదీలలో భారీ వర్షాలు వస్తాయన్న అంచనాలతో ముందస్తుగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను నెల ఆఖరి వరకు అందుబాటులో ఉంచుతామన్నారు. ములుగు జిల్లాలో కొత్తగా పనిచేసినప్పటికీ వరద సహాయ చర్యలో చురుకుగా పాల్గొన్న కలెక్టర్, ఎస్పీలను మంత్రి అభినందించారు.

## తిరుమలలో 22 కంపార్ట్‌మెంట్లలో వేచియున్న భక్తులు



తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం వారాంతపు సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తిరుమల కు చేరుకుంటున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు 22 కంపార్ట్‌మెంట్ లో భక్తులు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న శ్రీ వేంకటేశ్వరస్వామిని 78,115 మంది భక్తులు దర్శించుకోగా 38,243 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.19 కోట్లు వచ్చిందని వివరించారు.

# నేటి సమాజానికి కావాల్సింది సంహారం కాదు..

# సంస్కరణ : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట : ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి శాకాహారం ఎంతగానో దోహదం చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని జమ్మిగడ్డలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్ మెంట్ సూర్యాపేట - పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన మెగా శాకాహార ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి, జెండా ఊపి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హింసా చోడో.. హంసా పకడో సిద్ధాంతంతో బభారత దేశాన్ని అహింసాయుత దేశంగా మార్చడానికి బ్రహ్మర్షి పత్రీజీ నేతృత్వంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. నేటి సమాజానికి కావాల్సింది సంహారం కాదు సంస్కరణ అని పేర్కొన్నారు. శాకాహారం తీసుకోండి.. ఎక్కువకాలం జీవించండని పిలుపునిచ్చారు. శాకాహారం ఆయుష్షును పెంచతుందన్న మంత్రి. కూరగాయల్లో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ శరీరానికి కావాల్సిన మోతాదులో ఉంటాయన్నారు. వెజిటేరియన్ ఫుడ్ వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది అన్న మంత్రి,మాంసాహారం తినేవాళ్లకంటే.. శాకాహారులు స్లిమ్‌గా వుంటారన్నారు. శాకాహారంలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుందన్నారు. అందుకే శాకాహారానికి అలవాటు పడితే బరువు తగ్గుతారని తెలిపారు. కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల.. రక్తప్రసరణ సరిగా జరిగి.. గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. కూరగాయల్లో ఐరన్, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి కాబట్టి హృద్రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మునిసిపల్ చైర్ పర్సన్ పెరుమాల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని తోట శ్యామ్ తదితరులు ఉన్నారు.

# ఢిల్లీకి మేలు చేసిన వర్షాలు, గాలులు..

# భారీగా తగ్గిన వాయు కాలుష్యం



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కురిసిన వర్షాలు, వీచిన గాలులు ఆ మహా నగరానికి మేలు చేశాయి. ఎప్పుడూ కాలుష్యంతో నిండి ఉండే ఢిల్లీ వాతావరణం ఇప్పుడు మారిపోయింది. గతంలో ఎప్పుడూ లేనంతగా వాయు నాణ్యత మెరుగుపడింది. వర్షాలు, గాలుల కారణంగా ఢిల్లీ వాతావరణం శుభ్రపడటంతో శనివారం అక్కడ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 59 కి దిగివచ్చింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. దాంతో ఢిల్లీలో శనివారం నమోదైన వాయు నాణ్యతే ఈ ఏడాదిలో అత్యంత స్వచ్ఛమైన వాయు నాణ్యతగా రికార్డుల్లో నిలిచింది. సాధారణంగా 51 నుంచి 100 మధ్యలో ఉంటే సంతృప్తికరమైన వాయు నాణ్యతగా పేర్కొంటారు. కాగా, వేసవి సమయాల్లో ఢిల్లీ 400కు చేరిన సందర్భాలు కూడా ఉన్నాయి. 400 అంటే వాయు నాణ్యత అత్యంత కలుషితంగా మారిందని అర్థం.

## జే షా ఎన్ని క్రికెట్ మ్యాచ్‌లు ఆడారు..ఎన్ని పరుగులు చేశారు..?

## : అమిత్ షాను నిలదీసిన ఉదయనిధి స్టాలిన్



చెన్నై : డీఎంకేను వారసత్వ పార్టీగా అభివర్ణించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ విరుచుకుపడ్డారు. అమిత్ షా కుమారుడి జే షాకి ఏ అర్హత ఉందని బీసీసీఐ కార్యదర్శి పదవి కట్టబెట్టారని మంత్రి ప్రశ్నించారు. చెన్నైలో డీఎంకే యువజన విభాగం నూతన కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ అమిత్ షా ఆరోపణలను తోసిపుచ్చారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాతే మంత్రిని అయ్యానని గుర్తుచేశారు. తనను సీఎం చేయాలన్నదే తమ పార్టీ నేతల ధ్యేయమని అమిత్ షా చెబుతున్నారని, అయితే మీ కుమారుడు బీసీసీఐ కార్యదర్శిగా ఎలా అయ్యారని తాను ఆయనను ప్రశ్నిస్తున్నానని అన్నారు. జే షా ఎన్ని క్రికెట్ మ్యాచ్‌లు ఆడారు..ఆయన ఎన్ని పరుగులు చేశారని ఉదయనిధి స్టాలిన్ కేంద్ర మంత్రి అమిత్ షాను నిలదీశారు. కాగా తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నమలై రామేశ్వరం నుంచి చేపట్టిన పాదయాత్రను ప్రారంభిస్తూ డీఎంకేను కుటుంబ పార్టీగా అభివర్ణించారు. వారసత్వ రాజకీయాలే డీఎంకే పరమావధి అని దుయ్యబట్టారు.

# అయిటిపాములలో ఎస్‌బీఐ ఏటీఎంను

# కొల్లగొట్టిన దుండగులు.. రూ.23 లక్షలు చోరీ



నల్లగొండ: నల్లగొండ జిల్లా అయిటిపాములలో భారీ చోరీ జరిగింది. అయిటిపాములలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో దుండగులు నగదు ఎత్తుకెళ్లారు. శనివారం అర్ధరాత్రి దాటినతర్వాత ముసుగులతో ఏటీఎంలోకి చొరబడిన ఆగంతకులు.. గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం మెషిన్‌ను కట్‌చేశారు. అనంతరం అందులో ఉన్న రూ.23 లక్షలు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం.. ఆధారాలు సేకరిస్తున్నది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు యత్నిస్తున్నారు.

# ఆగి ఉన్న కారును ఢీకొట్టిన ట్రక్కు..

# సీఐ దుర్మరణం.. ప్రమాదమా? హత్యా?



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం రోహ్‌తక్ రోడ్డుపై సాంకేతిక కారణాలతో ఆగిపోయిన కారును ఓ ట్రక్కు ఢీకొట్టింది. దీంతో ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ చనిపోయారు. ఢిల్లీ పోలీస్ శాఖలో సీఐగా పనిచేస్తున్న జగ్బీర్ సింగ్ ప్రయాణిస్తున్న కారు రోహ్‌తక్ రోడ్డుపై మదిపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో నిలిచిపోయింది. దీంతో ఆయన కారు దిగి నిల్చున్నాడు. అదేసమయంలో వెనుకనుంచి వచ్చిన ఓ ట్రక్కు కారును ఢీకొట్టిండటంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ట్రక్కు డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. యాక్సిడెంట్ ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా ప్రమాదవశాత్తు జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# దేవర స్పెషల్ వీడియో రిలీజ్.. ఒక్క మాటలో గూస్‌బంప్స్ అంతే..!



తారక్ ఫ్యాన్స్‌తో పాటు యావత్ సినీ లవర్స్ తీవ్ర ఆసక్తితో ఎదురు చూస్తున్న సినిమా దేవర. 'ఆర్ఆర్ఆర్' వంటి ఇండస్ట్రీహిట్ తర్వాత దాదాపు ఏడాది గ్యాప్ తీసుకుని దేవర సెట్‌లోకి అడుగుపెట్టాడు తారక్. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇప్పటికే రెండు భారీ షెడ్యూల్స్‌ను పూర్తి చేసుకుంది. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు విశేష స్పందన వచ్చింది. రగ్గడ్ లుక్‌లో, రక్తపు మరకలతో ఉన్న తారక్ పోస్టర్ అభిమానులనే కాదు

సినీ లవర్స్‌ను సైతం ఉర్రూతలూగించింది. అసలు సిసలైన మాస్ అవతారంలో తారక్‌ను చూపించాడంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కొరటాలపై పొగడ్తల వర్షం కురిపించారు. వచ్చే ఏడాది సమ్మర్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కుతున్న ఈ సినిమా అదే స్పీడ్‌తో షూటింగ్‌ను కూడా పూర్తి చేసుకుంటూ వస్తుంది.

తాజాగా మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. సినిమా విడుదలకు ఇంకా 250రోజులు ఉందంటూ.. కొరటాల వాయిస్ ఓవర్‌తో ఓ వీడియోను అభిమానులతో పంచుకున్నారు. ఈ కథలో మనుషుల కంటే ఎక్కువగా మృగాలే ఉంటాయి. ఆ మృగాలకు భయమంటే తెలియదు. దేవడంటే భయం లేదు.

చావలంటే అసలు భయం లేదు. కానీ ఒకటంటే చాలా భయం. అది దేవర అంటూ అప్పుడెప్పుడో ఓ ప్రెస్‌మీట్‌లో కొరటాల చెప్పిన మాటలతో వీడియోను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతుంది.సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తారక్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తుంది. ఇక ఆచార్యతో కోలుకోలేని దెబ్బతిన్న కొరటాల శివ దేవరతో ఎలాగైనా గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించబోతున్న ఈ సినిమాను యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# 'పుష్ప-2'లో ఐటెం సాంగ్



అరంగేట్రం చేసిన అనతికాలంలోనే తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది శ్రీలీల. ప్రస్తుతం ఈ భామ చేతిలో ఎనిమిది సినిమాలున్నాయి. అవన్నీ అగ్ర హీరోల చిత్రాలే కావడం విశేషం. ఈ నేపథ్యంలో శ్రీలీల 'పుష్ప-2' చిత్రంలో ఐటెంసాంగ్‌లో నర్తించనుందని వార్తలొస్తున్నాయి. 'పుష్ప' చిత్రంలో సమంత చేసిన 'ఊ అంటవా' ప్రత్యేక గీతం బాగా పాపులర్ అయింది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌లో కూడా మాస్ ఐటెంసాంగ్‌ను పెట్టాలనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలిసింది.శ్రీలీలకు నృత్యాల్లో మంచి ప్రావీణ్యం ఉంది. ఈ నేపథ్యంలో ఈ భామ అయితే స్పెషల్‌సాంగ్‌కు న్యాయం చేయగలదని దర్శకనిర్మాతలు భావిస్తున్నారని సమాచారం. ఈ విషయంలో చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'పుష్ప-2' చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది.

# రాఘవా లారెన్స్ చంద్రముఖి 2 లుక్ అదిరింది..

**- ఫస్ట్ లుక్ లాంఛ్ టైం ఫిక్స్**



కొరియోగ్రాఫర్ కమ్ హీరో రాఘవా లారెన్స్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ చంద్రముఖి 2 పీ వాసు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చంద్రముఖి 2 ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రేపు ఉదయం 10 గంటలకు లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ అప్‌డేట్ ఇస్తూ రాఘవాలారెన్స్ లుక్ షేర్ చేయగా.. చేతిలో ఖడ్గం పట్టుకొని కనిపిస్తున్నాడు. ఇప్పటికే రాఘవా లారెన్స్ చంద్రముఖి భవంతి ద్వారంలోకి వెళ్లి.. తలుపులో నుంచి లోపలికి చూస్తున్న లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. చంద్రముఖి 2 తలుపులు గణేశ్ చతుర్థికి తెరుచుకోనున్నాయి. తమిళంతోపాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్, లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు, టైటిల్ లుక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. సుబాస్కరన్ సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న చంద్రముఖి 2లో లెజెండరీ కమెడియన్ వడివేలు కీలక పాత్రలో నటిస్తున్నాడు. చంద్రముఖి 2 సెప్టెంబర్ 15న రిలీజ్ కానుంది.


# ట్రెండింగ్‌లో మామన్నమ్.. ఓటీటీలో సంచలనాలు సృష్టిస్తున్న తమిళ సినిమా




మారి సెల్వరాజ్.. ఈ పేరుకు తమిళనాట ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. దళితులు, కింద స్థాయి వాళ్లకు సమాజంలో ఎలాంటి గుర్తింపు ఉంది. వాళ్లని ఎలా చూస్తారు అనే నేపథ్యంలో సినిమాలు తీసి మంచి పేరు సంపాదించుకున్నాడు. ఆయన తెరకెక్కించిన పరియారుమ్ పెరుమాళ్, కర్ణన్ సినిమాలు ఇదే కాన్సెప్ట్‌తో వచ్చి కోట్లు కొల్లగొట్టాయి. ఇక ఈ సారి ఆ కాన్సెప్ట్‌కు పొలిటికల్ టచ్ అప్ ఇచ్చి మామన్నమ్ తెరకెక్కించాడు. నెల రోజుల కిందట తమిళంలో విడుదలైన ఈ సినిమా అక్కడ మంచి వసూళ్లను సాధించింది.తెలుగులో నాయకుడు పేరుతో సురేష్ ప్రొడక్షన్, ఏసియన్ సంస్థలు రెండు వారాల క్రితం ఈ సినిమాను రిలీజ్ చేశారు.

ప్రమోషన్‌లు లేకపోవడం, తమిళ ఫ్లేవర్ ఉండటంతో ఇక్కడ జనాలకు అంతగా నచ్చకపోవడంతో ఫస్ట్ వీకెండ్‌లోపే దుకాణం సర్దేసింది. ఇక మూడు రోజుల కింద ఈ సినిమాను నెట్‌ఫ్లెక్స్‌లో స్ట్రీమింగ్ చేశారు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను అందుబాటులోకి తీసుకొచ్చారు. కాగా ఇప్పుడు ఆ సినిమా నెట్‌ఫ్లిక్స్ ట్రెండింగ్స్‌లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఈ మధ్య కాలంలో తమిళ సినిమాకు ఈ రేంజ్‌లో ఓటీటీ రెస్పాన్స్ రావడం జరుగలేదు.థియేటర్‌లలో జనాలను పెద్దగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీ ప్రియులు మాత్రం ఈ సినిమాను ఎగబడి చూస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ హీరోగా నటించిన ఈ సినిమాలో వడివేలు కీలకపాత్ర పోషించగా.. ఫాహద్ ఫాజిల్ ప్రతినాయకుడి పాత్రలో నటించాడు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రెడ్ జియాంట్ బ్యానర్‌పై ఉదయనిధి స్టాలిన్ స్వీయ నిర్మాణంలో రూపొందించాడు.

# జైలర్ నుంచి హుకుమ్ సాంగ్ రిలీజ్.. రజనీ స్వాగ్ మాత్రం వేరే లెవల్



పది రోజుల్లో విడుదల కాబోతున్న జైలర్ సినిమా ప్రమోషన్‌లు జోరందుకున్నాయి. మొన్నటి వరకు పెద్దగా అంచనాల్లేని ఈ సినిమాపై పాటలు, ఆడియో లాంచ్‌లో రజనీ స్పీచ్ మాములు హైప్ తీసుకురాలేదు. నెల్సన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్టు 10న రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే బిజినెస్ లెక్కలు కూడా పూర్తయిపోయినట్లు తెలుస్తుంది. ఇక తెలుగులోనూ వీలు చూసుకుని ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించనున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఇక తమిళంతో సహా తెలుగులోనూ ఈ సినిమాను పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. దానికి తగ్గట్లే బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లను ప్రకటిస్తూ ఇక్కడ కూడా మంచి బజ్‌ను తీసుకొస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో హుకుమ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. అనురుధ్ స్వర పరిచిన ఈ పాట గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. భాస్కర భట్ల లిరిక్స్ అదిరిపోయాయి. ఇక రజనీ స్వాగ్ అయితే వేరే లెవల్లో ఉంది. ఇప్పటికే కావాలయ్య సాంగ్ యూట్యూబ్‌ను షేక్ చేస్తుంది. ఇక ఇప్పుడు అదే తరహాలో ఈ పాట కూడా దూసుకుపోతుందని చిత్ర యూనిట్ వెల్లడించింది.ప్రస్తుతం రజనీకాంత్ ఓ మంచి కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. 'రోబో' తర్వాత ఇప్పటివరకు రజనీకు సరైన హిట్టే లేదు. మధ్యలో 'పేట' ప్రేక్షకులను ఆకట్టుకున్న, కమర్షియల్‌గా సేఫ్ కాలేకపోయింది. ఇక ఇప్పుడు రజనీ ఆశలన్నీ జైలర్‌పైనే ఉన్నాయి. అన్నాతే వంటి అల్ట్రా డిజాస్టర్ తర్వాత వస్తుండటం.. నెల్సన్ చివర సినిమా బీస్ట్ ఘోరంగా ఫ్లాప్ అవడం వంటి వాటితో జైలర్ బిజినెస్‌పై బాగానే దెబ్బపడిందని చెన్నై టాక్. అయితే ఇప్పటికే కొంత మంది సినీ క్రిటిక్స్‌కు షో వేయగా.. వాళ్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిందని టాక్. సూపర్ స్టార్‌కు ఇది పక్కా కంబ్యాక్ సినిమా అని అంటున్నారు.

# నా భార్య పడుకున్నాక మరదలితో పార్టీ చేసుకునే వాడిని..

**శిల్పా శెట్టి భర్త సంచలన వ్యాఖ్యలు**




రెండున్నర దశాబ్దాల కిందట వచ్చిన సహస వీరుడు సాగర కన్య సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది శిల్పా శెట్టి. ఐదు పదుల వయసు దగ్గరికొస్తున్నా వన్నె తరగని అందంతో నవ హీరోయిన్‌లకు గట్టి పోటీనిస్తుంది. ఆమె పద్నాలుగేండ్ల క్రితం బాగా ధనవంతుడైన రాజ్ కుంద్రాను పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత రాజ్ కుంద్రా పేరు ఇండస్ట్రీలో మార్మోగిపోయింది. దాంతో రాజ్ కుంద్రా పేజ్ త్రీ పర్సనాలిటీ అయిపోయాడు. అంతా బాగానే నడుస్తుందనుకున్న టైమ్‌లో పోర్న్ సినిమాలు రూపొందించిన విషయంలో రెండు నెలలు జైల్లోనే గడిపాడు. ఆ తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చి మీడియాకు ముఖం చూపించడం ఇష్టం లేక మాస్కు ధరించే తిరుగుతున్నాడు. ఎప్పుడు బయట కనిపించినా ఏదో ఒక కొత్తరకం మాస్కుతోనే బయట దర్శనమిస్తుంటాడు. ఇక ఇప్పుడు కాస్త ఆ వ్యవహారం చల్లబడింది. మళ్ళీ గతంలో మాదిరిలా జీవితాన్ని గడిపేస్తున్నాడు. కాగా తాజాగా ఓ షోలో రాజ్ కుంద్రా చేసిన వ్యాఖ్యలు మరోసారి ఆయన్ని హాట్ టాపిక్ చేశాయి. హిందీ టెలివిజన్ రంగంలో టాప్ షోగా పేరున్న కపిల్‌శర్మ కామెడీ షోకు రాజ్‌కుంద్రా తన భార్య శిల్పాశెట్టి, మరదలు షమిత శెట్టి కలిసి వచ్చారు. ఈ షోలో రాజ్ కుంద్రా మాట్లాడుతూ.. శిల్పా శెట్టిని చేసుకోవడం వల్ల నాకు చాలా కలిసొచ్చింది. పెళ్లైన కొత్తలో ఆమె చాలా పద్ధతిగా ఉండేది. పార్టీలు గట్రా నచ్చేవి కావు.

రాత్రి 9 అవగానే నిద్రపోయేది.నాకు ఎప్పుడైనా పార్టీకి వెళ్లాలనిపిస్తే ఆమె చెల్లెలిని పిలిచేవాడిని. తను నో చెప్పకుండా తోడు వచ్చేది. అందుకే ఎప్పుడైనా బయటకు వెళ్లాలంటే నా మైండ్‌లోకి ముందు షమిత పేరే వస్తుంది. అదే ఇంట్లో ఉండాలి, పుస్తకాలతో కాలక్షేపం చేయాలనుకున్నప్పుడు శిల్ప మదిలో మెదులుతుంది. అందుకే షమితాకు త్వరగా పెళ్లికావాలని నేను కోరుకోను అంటూ చెప్పుకొచ్చాడు. రాజ్ కుంద్రా సరదాగా చేసిన ఈ వ్యాఖ్యలను నెటిజన్లు మాత్రం ద్వంద్వార్థాన్ని ప్రస్తావిస్తూ వైరల్ చేస్తున్నారు.ఇక రాజ్ కుంద్రా తనపై పడిన మరకను చెరిపేసుకోవడానికి తన బయోగ్రఫీని సినిమాగా రూపొందిస్తున్నాడు. ఇందులో మరో విశేషమేంటంటే ఈ సినిమాలో హీరో కూడా అతనే. పోర్న్ వ్యవహారం నుంచి జైల్లో మగ్గిన రెండు నెలలు, ఆపై అతను పడ్డ అవమానాలు ఇలా ప్రతీది సినిమాలో చూపిస్తారట.

# రైతులను గోస పెట్టేందుకేనా

# కాళేశ్వరం కట్టింది



## - టిపిసిసి అధ్యక్షులు రేవంత్

- కాళేశ్వరం తో బాగుపడంది ఎవరు.?
- కాళేశ్వరం తో లాభమెంతా జరుగు చున్న నష్టమెంతా.?
- కాళేశ్వరం బ్యాక్ వాటర్ లో లక్షల ఎకరాలు మునిగి రైతులు గోస పడుతున్నారు
- లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ విమర్శిస్తుంటే కేంద్ర ప్రభుత్వం మెతక వైకరి ఎందుకు.?
- ఒక ప్రక్క ప్రజలు ఆస్తులు వరదల్లో కొట్టుకుపోయి చస్తుంటే జాతీయ రాజకీయాలపై సమీక్షల్లో కేసీఅర్
- గత సంవత్సరం భద్రాచలానికి ఇచ్చిన హమీలేమైన్నాయి. వెయ్యి కోట్లు ఏమైన్నాయి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో పది రోజులుగా అత్యధిక వర్షపాతం నమోదై గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. వర్షకాలానికి ముందే ఆయా శాఖల మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష చేసి సమన్వయం చేయాల్సి ఉంటుంది. గత ప్రభుత్వాలలో దీనికై ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి నిరంతరం ముఖ్యమంత్రులు పర్యవేక్షించే వారు. వరదలు వచ్చి పోయిన అనంతరం అంటు వ్యాధులు ప్రభల కుండా వైద్య ఆరోగ్య శాఖ, డిజాస్టర్ సమయంలో విపత్తు బృందాలను అప్రమత్తం చేసేది. కాని సీఎం వరదలపై సమీక్షలు చేసినప్పుడు వైద్య ఆరోగ్య శాఖను కానీ డిజాస్టర్ బృందాల అధికారులను పిలవకుండా పార్టీ ఫిరాయింపులపై సమీక్షలు చేస్తు పక్క రాష్ట్ర నేతలకు ఫోన్ చేసి జాతీయ రాజకీయాల్లో ఆయన పాత్ర పై కూఫీ లాగే పనిలో నిమగ్నమై ప్రజల కష్టాలను వరదలకు వదిలేసాడని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. వరదలు వచ్చే 20 నియోజక వర్గల్లో మంత్రులను, ఆయా శాఖల అధికారులను అలెర్ట్ చేయాలని, అవసరాలు తీర్చే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలనే సోయి ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు. రీడిజైన్ పేరుతో లక్ష కోట్లకు పైగా కమీషన్లు దండుకొని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించగా వరదల వల్ల ఎక్కడికక్కడ మోటార్లు మునిగిపోగా అవి మళ్ళీ పని చేస్తాయని నమ్మకం లేదన్నారు.

### కోట్లు అవినీతి జరిగింది..

కేసీఆర్ అవినీతి కి కాళేశ్వరం బలైపోయిందని, వరదలు వచ్చినప్పుడు మోటార్లు మునుగుతాయని ఇంజనీర్లు చెప్పుచున్నప్పటికి పెడచెవిన పెట్టి లక్ష కోట్ల కమీషన్లను దండుకొన్న మన బడా ఇంజనీరు కాళ్ళేశ్వరాన్ని కల్లోలంగా మార్చేసాడు. వరదల ఉధృతి ఎంత ఉన్నను గతంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం పాజెక్టులకు ఈ దుస్థితి ఎన్నడు రాలేదన్నారు. కాళ్ళేశ్వరం పాజెక్ట్ కు నిపుణుల పేరుతో అవినీతికి తెరలేపారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ఎంత ఉపయోగం ఉంటే దానికి వంద రేట్ల నష్టాన్ని ప్రజలు అనుభవిస్తున్నారు. ప్రాజెక్ట్ వల్ల ముంపుకు లక్షల ఎకరాల పంటలు మునిగి రైతులు తీవ్ర మనోవేదనకు గురి కాగా ప్రతి సంవత్సరం వేల కోట్లు కరెంట్ బిల్లులను ప్రజలు బరించాల్సిన దృస్థితి ఏర్పడింది. ఇక వరదల్లో జనాలు కోటుకుపోయి చచ్చిపోతుంటే ఇక్కడ కేసీఅర్ రాజకీయాలు చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో అన్ని రంగాలు నష్టపోయాయని, మోసపోని వ్యక్తిలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. నేటి ఈ వరదల దుస్థితికి ప్రభుత్వ దోపిడే నిదర్శనమని, ప్రాజెక్టులు మునిగిపోవడం,తెగిపోవడం తో లక్షల కోట్ల నష్టం వాటిల్లినను ప్రభుత్వానికి పట్టింపు లేదని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది రోజులలో భారీ వర్షాల వల్ల లక్షల ఎకరాల్లో పంట మునిగిపోగా దానిపై ప్రభుత్వానికి ధ్యాసే లేదు. కాని కేసీఅర్ ధ్యాసంతా మరికొద్ది నెలల్లో వచ్చే ఎన్నికల మీదే కేంద్రీకరించాడని తెలంగాణ రాష్ట్రాన్ని తండ్రీ, కొడుకులు సర్వ నాశనం చేసారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు రేవంత్.

## ఇసుక దోపిడీ వల్లే భద్రాచలం మునిగిపోయింది..

ఈ వరదలకు కేసీఆర్ కుటుంబమే కారణమని టీపీసిసి ఆద్యక్షులు రేవంత్ రెడ్డి విమర్షించారు. గోదావరీ నదిలో ఇసుక దోపిడీ వల్లే వరదల్లో పోటు పెరిగి ప్రజలు, ఆస్తులు, మూగజీవాలు కొట్టుకుపోతుంటే ఇక్కడ జాతీయ రాజకీయాలపై సమీక్ష చేస్తున్నారు. గత సంవత్సరం వరదల సమయంలో భద్రాచలానికి ఇచ్చిన హమీలు ఏమైన్నాయని,వెయ్యి కోట్లు ఎక్కడ పెట్టావని ప్రశ్నించారు. ఈ కేసిఅర్ దరిద్రం ఉన్నంత వరకు తెలంగాణ కు పట్టిన పీడ పోదని, కాంగ్రెస్ పార్టీ జాతీయ విపత్తుగా గుర్తించి తక్షణమే 2 వేల కోట్లు రిలీజ్ చేయాలని మోడీ కి డిమాండ్ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. బండి సంజయ్ ,కిషన్ రెడ్డి తక్షణమే వరదలపై మోడీకి వివరించి జాతీయ విపత్తుగా గుర్తుంచి 2 వేల కోట్లు విడుదల చేపించాలని డిమాండ్ చేసారు. ప్రతి కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించి భాధితులను ఆదుకోవాలని, కాళేశ్వరంలో జరిగిన అవినీతి పై విచారణ జరిపించాలని లేదంటే కేసీఆర్ ఇచ్చిన కమీషన్ డబ్బులతోనే బీజేపీ జాతీయ సమావేశాలు నిర్వహించారని ప్రజలోకి తీసుకు వెల్తామని హెచ్చరించారు.


# సీఐడీ ఎస్పి కిషన్‌సింగ్‌పై మహిళ ఫిర్యాదు




ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఐడీ ఎస్ పి కిషన్‌సింగ్‌పై కేసు నమోదైంది. కిషన్ సింగ్ తనను వేధిస్తున్నారంటూ టీఎస్ఎస్‌పీడీసీఎల్ మహిళా ఉద్యోగి చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కిషన్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.సీఐడీ ఎస్ పి కిషన్‌సింగ్ అసభ్యకర మెసేజ్‌లు, ఫొటోలు, వీడియోలు తన ఫోన్‌కు పంపిస్తున్నారు.చీర కట్టుకుని ఉన్న ఫొటోలు పంపాలంటూ వేధిస్తున్నారు. ఆ టార్చర్ తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించాను అని మహిళా ఉద్యోగి ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో కిషన్‌సింగ్ పరిచయమైనట్లు ఆ మహిళ తెలిపారు.

# గోదావరికి పెరుగుతున్న వరద ఉద్ధృతి... సముద్రంలోకి భారీగా నీటి విడుదల

- ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగింపు
- కాటన్ బ్యారేజి వద్ద 15.9 అడుగుల నీటిమట్టం
- సముద్రంలోకి 16.14 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- తెలంగాణలో వర్షాలతో గోదావరికి వరద పెరుగుతోందన్న అల్లూరి జిల్లా కలెక్టర్



(ప్రశ్న న్యూస్) ధవళేశ్వరం గోదావరి నదికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. వరద ఉద్ధృతి పెరుగుతుండడం పట్ల గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద గోదావరి నీటి మట్టం 15.9 అడుగులకు చేరుకుంది. భారీగా వరద నీరు వస్తున్న నేపథ్యంలో ధవళేశ్వరం నుంచి సముద్రంలోకి 16.14 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పంట కాల్వలకు 10,700 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. వరద పరిస్థితులపై అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించారు. తెలంగాణలో భారీ వర్షాలతో అల్లూరి జిల్లాలో గోదావరికి వరద పెరుగుతోందని వెల్లడించారు. ఇప్పటివరకు ముంపు ప్రాంతాల నుంచి 20 వేల కుటుంబాలను శిబిరాలకు తరలించామని వివరించారు. వరద ప్రాంతాల్లో 20 వైద్య బృందాలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థిగా

# వీరేందర్ గౌడ్.?



**( ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

- వీరేందర్ గౌడ్ కు టికెట్ ఖాయమేనా.?
- బీసీ సామాజిక వర్గానికె ఉప్పల్ నియోజకవర్గం టికెట్ ఆ
- అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చేది దేవేందర్ గౌడ్ కుమారడేనా.?

ఉప్పల్ నియోజకవర్గం లో రాజకీయాలు రోజురోజుకు మారుతున్నాయి. ఒక్కొక్క పార్టీలో ఒక్కొక్క నాయకునిది ఒక్కొక్క ప్లాన్. ఉప్పల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీ నుంచి బీసీ అభ్యర్థుల ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీతో పాటు టిడిపి, పార్టీల ముఖ్య నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ వారి రాష్ట్ర నాయకుల రాజకీయలను సంప్రదిస్తూ వారి సలహాలు సూచనలను పాటిస్తూ ఆయా పార్టీలలో అభ్యర్థులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ ప్రజలతో నమ్మేకమై పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తలతో కులాల వారీగా పెద్దలని, కాలనీల అధ్యక్షులతో కూడా సఖ్యత పెంచుకుంటున్నారు. అన్ని పార్టీలలో బీసీ వాదం తెరపైకి వచ్చింది. ఉప్పల్ నియోజకవర్గంలో కులాలవారీగా చూసుకున్న గౌడ్ , మున్నూరు కాపు, ముదిరాజ్, గంగపుత్రులు, కుమ్మరి, విశ్వకర్మలు, 75 శాతానికి పైగా ఉన్న బీసీలు ఎవరు వైపు మొగ్గు చూపితే ఆ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మాజీ హెూంమంత్రి దేవేందర్ గౌడ్ మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉప్పల్ నియోజకవర్గానికి చేసిన సేవలు ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేరని ఆ సేవకు గుర్తింపుగా ఈసారి బిజెపి పార్టీ నుంచి ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థిగా వీరేందర్ గౌడ్ ఉంటే గెలుపు నల్లేరు మీద కాడికి అన్నట్లుగా గెలుపు తథ్యమని రాష్ట్రంలో బీసీ వాదం వినిపిస్తున్న తరుణంలో ఉప్పల్లో బీసీ కులాలు అధికంగా ఉండడం మిగతా పార్టీల్లో రెడ్డిల ఆధిపత్యం ఉండడంతో బిజెపి టికెట్టు దేవేందర్ గౌడ్ కుమారుడికి ఇస్తే గెలుస్తారని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. ఈ తరుణంలో రాబోయే ఎన్నికలలో బీసీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు పార్టీ నాయకులు కోరుకుంటున్నారు.రాబోయే ఎన్నికలలో వీరేందర్ గౌడ్ కు టికెట్ ఇచ్చినట్లయితే అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన భేతి సుభాష్ రెడ్డి కి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఏది ఏమైనా బిజెపి పార్టీ ఈసారి బీసీ అభ్యర్థికే ఉప్పల్ నియోజకవర్గ టికెట్ కేటాయించాలని అన్ని బీసీ కుల సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఐఐటీ బాంబేలో మాంసాహారం తినే విద్యార్థుల పట్ల వివక్ష!

- ఐఐటీ బాంబే క్యాంటీన్ లో పోస్టర్ల కలకలం
- శాకాహారం తినేవాళ్లే ఇక్కడ కూర్చోవాలంటూ పోస్టర్లు
- మాంసాహారం తినేవాళ్లు అక్కడ కూర్చుంటే ఖాళీ చేయిస్తున్నారని ఆరోపణలు



(ప్రశ్న న్యూస్) ప్రముఖ ఉన్నత విద్యాసంస్థ ఐఐటీ బాంబేలో మాంసాహారం చిచ్చు రేగింది. మాంసాహారం తినే విద్యార్థులపై క్యాంటీన్ లో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. మాంసాహారం తినే విద్యార్థులు ఇక్కడ కూర్చోవద్దంటూ పలు పోస్టర్లు వెలిశాయంటే పరిస్థితి తీవ్రత అర్థం చేసుకోవచ్చు. క్యాంపస్ లోని క్యాంటీన్ లో మాంసాహారం తిన్న ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానించడంతో ఈ వివాదం మొదలైంది. శాకాహారం తినేవారిని మాత్రమే ఇక్కడ కూర్చునేందుకు అనుమతిస్తామని క్యాంటీన్ గోడలపై కొన్ని పోస్టర్లు దర్శనమిచ్చాయి. అంతేకాదు, మాంసాహారం తినే విద్యార్థులు ఎవరైనా అక్కడ కూర్చుంటే అక్కడ్నించి వారిని బలవంతంగా తరలిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అంబేద్కర్ పెరియార్ పూలే స్టడీ సర్కిల్ దీనిపై ట్విట్టర్ లో స్పందించింది. సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా, వచ్చిన సమాధానాన్ని ఆ స్టడీ సర్కిల్ ట్విట్టర్ లో పంచుకుంది. మాంసాహారులు, శాకాహారులు అంటూ ఐఐటీ బాంబే క్యాంటీన్ లో ఎలాంటి విభజన లేదని సమాధానం వచ్చిందని, కానీ కొందరు వ్యక్తులు మాంసాహారుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని, శాకాహారులు మాత్రమే ఇక్కడ కూర్చునేందుకు అనుమతి ఉందంటూ పోస్టర్లు వేస్తున్నారని, ఇతరులు అక్కడ కూర్చుంటే ఖాళీ చేయిస్తున్నారని మండిపడింది. ట్విట్టర్ లో ఈ అంశంపై తీవ్ర చర్చ మొదలైంది. ఇది అట్టడుగు వర్గాలను అవమానించడమేనని, అందుకే అలాంటి పోస్టర్లు వేశారని పలువురు విమర్శిస్తున్నారు.

# నా అడ్డ ముషీరాబాద్ కాదు కొత్తగూడెం

# డీహెచ్ శ్రీనివాస రావు

- కొత్తగూడెంలోనే పోటీ చేస్తానన్న గడల శ్రీనివాసరావు
- ముషీరాబాద్ లో పోటీ చేయడం ఊహాగానాలేనని స్పష్టం
- సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో కొత్తగూడెం బరిలోకి తెలంగాణ హెల్త్ డైరెక్టర్
- పేరుకు ఉన్నతాధికారి, సేవ చేసుడు మానేసి రాజకీయాలే చేస్తున్నాడు



**కొత్తగూడెం ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణలో ఉన్నతాధికారులు, కలెక్టర్లు ప్రజలకు సేవ చేసేది మానేసి రాజకీయాలు చేస్తున్నారు అందుకోసమే ప్రజలకు సరైన సేవలు అందక నిత్యం కష్టాల పాలవుతున్నారు. అధికారులే డ్యూటీ సరిగ్గా చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ శాఖలను భ్రష్టు పట్టిస్తున్నారు. తెలంగాణ స్టేట్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస రావు మరోసారి సంచలనంగా మారారు. 2024 ఎన్నికల్లో తాను కొత్తగూడెం నియోజకవర్గం నుంచే బరిలోకి దిగబోతున్నట్లు స్పష్టం చెప్పారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి అక్కడి ప్రజలకు సేవా చేస్తానన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నుంచి పోటీ చేయబోతున్నట్లు వస్తున్న వార్తలను శ్రీనివాస రావు కొట్టిపారేశారు. అందులో ఏ మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు.ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో డీహెచ్ పాల్గొన్నారు. ఎప్పుడు వచ్చామన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అన్నదే ముఖ్యమన్నారు. కొత్తగూడెం తన అడ్డ అని, తాను ఇక్కడే పుట్టానని, ఇక్కడే చస్తానని చెప్పుకొచ్చారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం ఉంటే కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచి తన సత్తా ఏమిటో చూపిస్తా అన్నారు. ఆగస్టు 5 నుంచి కొత్తగూడెంలోని ప్రతి గడపకూ వెళ్తానన్నారు. ఇలా అధికారులు ప్రభుత్వ డ్యూటీలో ఉండి ప్రజలకు సేవ చేయకుండా కేసీఆర్ పుణ్యమా అని రాజకీయాలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలను గాలికి వదిలేశారు ఎంతోమంది అధికారులు వీళ్లపై చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం ఏ ఒక్క ప్రజా ప్రతినిధికి లేకపాయే గిట్లుంది పరిస్థితి తెలంగాణలో..

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588